17
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
బుధవారం | 17 ఏప్రిల్ 2024 | పేజీలు 12

పైసలిస్తే ....

# గ్రామకంఠలే రిజిస్టర్ చేస్తున్న వైనం..

- వీఆర్వో నకిలీ ధ్రువీకరణ పత్రాలు సీలు తయారీ..
- గ్రామకంఠం రిజిస్ట్రేషన్ భూములపై విచారణ జరపాలి.
- పాకాల సబ్ రిజిస్టర్‌పై ఏసీబీ విజిలెన్స్ కమిషనర్ ఆదాయ పన్ను శాఖలకు ఫిర్యాదు...
- న్యాయం జరగకపోతే న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం.. పి కొత్తకోట గ్రామస్తులు



పాకాల, మేజర్‌న్యూస్

నిబంధనలకు విరుద్ధంగా.. పాకాల రిజిస్టర్ కార్యాలయంలో జరుగుతున్న పలు అక్రమ రిజిస్ట్రేషన్లు తీవ్ర దుమారం రేపుతున్నాయి. పైసలిస్తే ఏకంగా గ్రామకంఠాలే రిజిస్టర్ చేస్తున్న వైనం సర్వత్ర విమర్శల పాలవుతోంది. వీఆర్వో నకిలీ సీలు, ధ్రువీకరణ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్లకు పాల్పడుతున్న వ్యవహారం పట్ల పూతలపట్టు మండలం పి కొత్తకోట గ్రామ రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాకాల రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పాపాల సార్ల బాగోతాన్ని బట్టబయలు చేస్తూ ఏసీబీ, విజిలెన్స్ కమిషనర్, ఆదాయ పన్ను శాఖ అధికారులకు ఫిర్యాదు చేస్తామని మేజర్ న్యూస్‌కు తెలిపారు.

మిగతా 2లో






టిటిడి ఉద్యోగులపై

# భూమన కపట ప్రేమ

- ఎన్డీఏ ప్రభుత్వంలో కార్పొరేషన్ అక్రమాలపై విచారణ జరిపించి టిటిడిపై భారం లేకుండా చేస్తా
- టిటిడి చైర్మన్‌గా భూమనను తొలగించాల్సిందే : ఆరణి శ్రీనివాసులు పునరుద్ఘాటన

తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్

టిటిడి ఉద్యగులను కరుణాకర్ రెడ్డి చైర్మన్ పదవిని అడ్డంపెట్టుకుని ప్రలోభరిచాడే తప్ప ప్రేమను కురిపించలేదని ఎన్ డి ఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరని శ్రీనివాసులు స్పష్టం చేశారు. మార్కెట్ రేటు కన్నా ఎక్కువ డబ్బులు టిటిడి ఉద్యోగుల నుంచి కట్టించుకుని ఎక్కడో దూరాన స్థలం ఇచ్చింది కేవలం కరుణాకర్ రెడ్డి ఆయన మనుషులు వేసిన రియల్ ఎస్టేట్ వెంచర్ల ధరలు పెంపుకే తప్ప మరొకటి కాదని ఆరోపించారు. కరుణాకర్ రెడ్డి కేవలం కమిషన్ల కోసం కక్కుర్తి పడి టిటిడి ఉద్యోగల స్థలాలు కేటాయింపుల్లో వ్యవహరించాడే తప్ప వారి పట్ల నిజమైన ప్రేమతో కాదన్నారు. ప్రచారంలో భాగంగా నియోజకవర్గ పరిధిలోని 1, 50 డివిజన్లో టిడిపి క్లస్టర్ ఇన్చార్జి బిజీ కృష్ణ యాదవ్ నేతృత్వంలో

మిగతా 2లో






భారత ఎన్నికల కమిషన్‌కు

## సూక్ష్మ పరిశీలకులు కళ్ళు చెవులు

కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

తిరుపతి మేజర్‌న్యూస్

సూక్ష్మ పరిశీలకులు పోలింగ్ ప్రక్రియ సజావుగా స్వేచ్ఛగా పారదర్శకంగా జరుగుతుందా లేదా అని పరిశీలించి రిపోర్ట్ చేయడానికి ఎలక్షన్ కమిషన్ చే నియమించబడిన సాధారణ పరిశీలకుల ప్రతినిధిగా ఉంటారని, తమపై గురుతర బాధ్యత ఉందని, ఎలక్షన్ కమిషన్ కళ్ళు చెవులు సూక్ష్మ పరిశీలకులు అని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు.

మిగతా 2లో

చంద్రబాబుది

## రాక్షస మనస్తత్వం-డిప్యూటీ సీఎం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ది రాజ్యసమ నస్తత్వమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కే నారాయణస్వామి ఘాటుగా విమర్శించారు. మంగళవారం వెదురుకుప్పం మండలంలోని జిటి కండుగ సమీపంలోని ఓ ఫంక్షన్ హాల్ లో వైసిపికార్యకర్తల సమావేశం జరిగింది. సమావే శంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు యూ నివర్సిటీలో చదువుతున్న రోజుల్లోనే

మిగతా 2లో



సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో

## యం సి సి,ఎక్సపెండెచర్ టిమ్స్ రోల్ ముఖ్యమైనది

వివరాలు 4 లో

## ద్రావిడవర్సిటీ మహిళా ఉద్యోగిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

వివరాలు 4 లో

# విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తా

చిత్తూరు టిడిపి జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్



చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్

చిత్తూరు నియోజకవర్గం లోని యువతకు ఉన్నత విద్యా అవకాశాలకు తోపాటు ఉపాధి అవకాశం కల్పిస్తానని చిత్తూరు టిడిపి జనసేన బిజెపి పార్టీల ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ పేర్కొన్నారు. మంగళవారం నగరం లోని స్థానిక విజయ దుర్గ కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగమైన టీ ఎన్ ఎస్ ఎఫ్ చిత్తూరు టిడిపి - జనసేన - బిజెపి పార్టీల ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్ అధ్యక్షతన మై ఫస్ట్ ఓట్ ఫర్ సి బి ఎన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

మిగతా 2లో

నేదురుమల్లి కుటుంబం చేసిన అభివృద్ధి

# నన్ను గెలిపిస్తుంది:నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి



వెంకటగిరి మేజర్ న్యూస్

తిరుపతి జిల్లా వెంకటగిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్సీపి పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం వెంకటగిరి నియోజకవర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తెలిపారు. ఏప్రిల్ 25వ తేదీ నామినేషన్ వేయనున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో ప్రజలు మళ్లీ జగనన్న ప్రభుత్వం రావాలని కోరుకుంటున్నారని అన్నారు

మిగతా 2లో

# భారత ఎన్నికల కమిషన్‌కు సూక్ష్మ పరిశీలకులు  కళ్ళు చెవులు

మంగళవారం ఉదయం స్థానిక శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలోని శ్రీనివాస ఆడిటోరియం నందు సాధారణ ఎన్నికలు 2024 నిర్వహణలో సూక్ష్మ పరిశీలకులుగా నియామకం చేయబడిన వారికి ఉదయం, మధ్యాహ్నం రెండు బ్యాచ్ లుగా మొత్తం కలిపి 1200 మందికి వారి బాధ్యతలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించగా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సూక్ష్మ పరిశీలకులు  పోలింగ్ ప్రక్రియ సజావుగా స్వేచ్ఛగా పారదర్శకంగా జరుగుతుందా లేదా అని పరిశీలించి రిపోర్ట్ చేయడానికి ఎలక్షన్ కమిషన్ చే నియమించబడిన సాధారణ పరిశీలకుల  ప్రతినిధిగా ఉంటారని, తమపై ఎంతో గురుతర బాధ్యత ఉందని, ఎలక్షన్ కమిషన్ కళ్ళు చెవులు సూక్ష్మ పరిశీలకులు అని అన్నారు. సూక్ష్మ పరిశీలకులుగా విధులు కేటాయించబడిన వారు తప్పక శిక్షణకు హాజరు కావాలని, గత ఎన్నికలలో పని చేసి ఉంటే ఆ అనుభవం ఈ విధులకు ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. ఎన్నికల విధులలో ఉన్న మనం అందరూ భారత ఎన్నికల కమిషన్ నియంత్రణలో ఉన్నామని స్పష్టం చేశారు. పోలింగ్ ముందు రోజు, పోలింగ్ రోజున సూక్ష్మ పరిశీలకులు ఎన్నికల విధులకు హాజరు కావాల్సి ఉంటుంది అని అన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రంలో జరిగే ఓటింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు గల ఒక్కో పోలింగ్ స్థానానికి ఒక సూక్ష్మ పరిశీలకులు నియమించబడతారని తెలిపారు. మే13 న పోలింగ్ డే అని, ప్రతి పోలింగ్ కేంద్రంలో కనీస మౌలిక సదుపాయాల కల్పన చేశామని తెలిపారు. ఎన్నికల విధులలో ఉండి జిల్లాలో ఓటరుగా నమోదు ఉన్న వారు ఫారం 12 నందు వివరాలు నమోదు చేసి తమ పోస్టల్ బ్యాలెట్ ను సంబంధిత సహాయ రిటర్నింగ్ అధికారికి సమర్పించాలని, సంబంధిత నియోజక వర్గంలో వారు తమ ఓటు వేసేందుకు పోలింగ్ రోజుకు వారం ముందు రిటర్నింగ్ అధికారి సూచించిన తేదీన, నిర్దేశిత ప్రదేశంలో ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ నందు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎలాంటి పోస్టల్ బ్యాలెట్ ఇంటికి పంపడం జరగదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల శిక్షకులు రామ్మోహన్, చెన్నయ్య, హాజరయ్యారు.



# టిటిడి ఉద్యోగులపై భూమన కపటి ప్రేమ

సాయంత్రం 16,17 డివిజన్లలో మంగళవారం తెలుగుదేశం...బిజెపి బలపరుస్తున్న జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరణి శ్రీనివాసులు మీడియాతో మాట్లాడుతూ టిటిడి ఎంప్లాయిస్ పట్ల కరుణాకర్ రెడ్డిది కపట ప్రేమన్నారు. కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను శ్రీలక్ష్మి శ్రీనివాస మ్యాన్ పవర్  కార్పొరేషన్ లో బలవంతంగా చేర్చి వేతనాలు పెంపును కొండింతలుగా కరుణాకర్ రెడ్డి ప్రచారం చేసుకుంటున్నాడని శ్రీనివాసులు ఆరోపించారు. టీటీడీ నే ఉద్యోగులతో నేరుగా ఒప్పందం చేసుకోవడం లేదా సొసైటీల ద్వారా ఉద్యోగులను నియమించుకుంటే జిఎస్టి భారం టీటీడీపై పడేది కాదు. కానీ కార్పొరేషన్ ద్వారా జీతాలు చెల్లిస్తూ ఉండడంతో నెల నెలా యాభై నుంచి అరవై లక్షలు జిఎస్టి భారం టిటిడి పై పడుతోందని  ఆయన వివరించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తానే కార్పొరేషన్ అక్రమాలపై విచారణ జరిపించి టిటిడిపై భారం లేకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్పొరేషన్ ఎవరిదో చెప్పే ధైర్యం కరుణాకర్ రెడ్డికి ఉందా అని ఆరణి శ్రీనివాసులు ప్రశ్నించారు. మరోవైపు మాస్టర్ ప్లాన్ రోడ్ల కోసం భూములు కోల్పోయిన వారందరికీ నష్టపరిహారం ఇప్పించలేదు. మాస్టర్ ప్లాన్ రోడ్ల వల్ల బాధితులుగా మారిన వారికి న్యాయం చేస్తామని హామీ ఇస్తే కరుణాకర్ రెడ్డి ఈ హామీని వక్రీకరించి అబద్ధాలు ప్రచారం చేస్తున్నాడని ఆయన విమర్శించారు. కరుణాకర్ రెడ్డి తన కుటుంబానికి పదవులు ఇప్పించుకున్నది నిజమో కాదో  స్పష్టంగా చెప్పాలని ఆయన డిమాండ్  చేశారు. ప్రజలకి ఎవరు ఏం చేశారో అంతా తెలుసని కరుణాకర్ రెడ్డి దగ్గర తాము పాఠాలు నేర్చుకోవాల్సిన పని లేదని ఆయన అన్నారు.  శిశుపాలుడి తొంభై తొమ్మిది తప్పులని శ్రీకృష్ణుడు క్షమించినట్లు తిరుపతి ప్రజలు కరుణాకర్ రెడ్డి ఆయన కుమారుడు తప్పులు క్షమించారని త్వరలో జరిగే ఎన్నికల్లో వందో తప్పుకు పితృ, పుత్ర రత్నాలకు శిక్ష విధిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టిటిడి చైర్మన్ పదవి నుంచి  భూమన కరుణాకర్ రెడ్డిని ఎన్నికల సంఘం తప్పించాలని ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, టిడిపి నేతలు నరసింహ యాదవ్, జేబీ శ్రీనివాస్, వూక విజయ్ కుమార్, దంపూరి భాస్కర్ యాదవ్, డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం, వట్టిగుంట శంకర్ నారాయణ, సూరా సుధాకర్ రెడ్డి, బిఎల్ సంజయ్, లక్ష్మీపతి నాయుడు, నైనర్ మహేష్ యాదవ్, పుష్పావతి యాదవ్, రుద్రకోటి సదాశివం, బి జి కే యాదవ్, సింగంశెట్టి సుబ్బరామయ్య, కుమరిమ్మ, అనిత,  వెంకటేష్, శంభోల హరినాథ్, రత్నం లు జనసేన నేతలు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, హరిబజన్, రాజారెడ్డి, బాబ్జి, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, ఆకేపాటి సుభాషిని, బిజెపి నుంచి వరప్రసాద్ టిడిపి వార్డు అధ్యక్ష, కార్యదర్శులు రమేష్ యాదవ్, హేమ, బాలాజీ పాల్గొన్నారు.

# నేదురుమల్లి కుటుంబం చేసిన అభివృద్ధి నన్ను గెలిపిస్తుంది

175 నియోజకవర్గాలలో వైసీపీ జెండా  ఎగర బోతుందని  జోస్యం చెప్పారు. ఈ విషయం టిడిపి  అధినేత నారా చంద్రబాబు నాయుడుకి తెలుసని అందుకే వారి కార్యకర్తలతో దాడులు చేయిస్తున్నా దని  తెలిపారు. చంద్రబాబు ఇలాంటి కుట్రలు ఎ న్ని చేసినా వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డిని  ఏ మి చేయలేరని అన్నారు. జరిగిన దాడిని ఖండిం చాల్సింది పోయి లోకేష్ స్పందించిన తీరు సరి కాదని తెలిపారు. అలాగే వెంకటగిరిలో చిన్న చిన్న మనస్పర్ధలు కారణంగా పార్టీకి కొందరు దూరంగా ఉన్నారని వారందరినీ  కలుపుకొని పోతానని అన్నారు. తన తల్లిదండ్రులు చేసిన అభివృద్ధి కంటే  ఇంకా గొప్పగా చేయడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. కొందరు వైసీపీ నుంచి పదవుల పొంది తెరచాటు రాజకీయాలు చేస్తున్నారని అలాంటివారు ఎన్ని చేసినా వెంకటగిరి నియోజకవర్గంలో  నేదురుమల్లి విజయాన్ని ఆపలేరని తెలిపారు. వెంకటగిరి సమన్వయకర్తగా గత సంవత్సరం రోజులలో ఎంత అభివృద్ధి చేసానో ప్రజలు చూశారని తెలిపారు. వెంకటగిరి గ్రామ శక్తి  పోలేరమ్మ జాతర గతంలో ఎప్పుడు జరగనంత గొప్పగా ఈ సంవత్సరం జరిపించామని గుర్తు చేశారు. వెంకటగిరి ప్రజలు ఒక్క అవకాశం ఇస్తే వెంకటగిరి నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పొత్తులు పెట్టుకుని, తెర వెనుక  రాజకీయాలు చేయడం లేదని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రంధాలయ ఛైర్మెన్ దొంతు శారద మరియు కౌన్సిలర్స్,వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గున్నారు

# విద్యతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తా

ఈ కార్యక్రమానికి నియోజకవర్గం లోని యువత వి ద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి పార్టీల చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జగన్మోహన్ మాట్లాడుతూ  మొదటి సారి ఓటు వేయ బో తున్న యువతకు అవగాహన కల్పిస్తూ రాబోయే రోజుల్లో మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని తెలియజేసి టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీల నాయకులు పిలుపుని చ్చారు.  ఉపాధి అవకాశాలు లేవని, ఉన్న కంపెనీలు రా ష్ట్రం నుంచి పారిపోయాయని, అంతే కాకుండా టిడిపి అదినేత నారా చంద్రబాబు నాయుడు  విజన్ 2020 తో హైదరాబాద్ ను ఏవిధంగా అభివృద్ధి చేశారో అందరికీ తెలిసిందేనని, మరోమారు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే విజన్ 2047 స్ఫూర్తితో రాష్ట్రాన్ని దేశంలోనే ఉన్నత స్థాయి లోకి తీసుకువెళ్తారని, కావున మీరు అందరూ మీ మొదటి ఓటును సైకిల్ గుర్తుపై వేసి గురజాల  జగన్మోహన్  ను  చిత్తూరు  ఎమ్మెల్యేగా, దగ్గుమళ్ళ ప్రసాద రావు  ఎంపీ గా,  నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. ఉమ్మడి పార్టీల ముఖ్య నేతలు సభా వేదికను అలంకరించగా, అ ధిక సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్థులు, యువత పాల్గొని టీ ఎన్ ఎస్ ఎఫ్ చిత్తూరు  టీ ఎన్ ఎస్ ఎఫ్ నిర్వహి ం చిన 'మై ఫస్ట్ ఓట్ ఫార్ సిబిన్' కార్యక్రమాన్ని విజయ వంతం చేసారు.  మాజీ ఎమ్మెల్యే ఏ ఎస్ మనోహర్, మా జీ మేయర్ కటారి హేమలత, రాష్ట్ర తెలుగు యువత అ ధికార ప్రతినిధి హేమాద్రి, వరుణ్, జనసేన నేతలు అ రణి కవిత, యశ్వంత్, టీ ఎన్ ఎస్ ఎఫ్ జిల్లా ఉపా ధ్యక్షుడు గోకుల్, చిత్తూరు అసెంబ్లీ అధ్యక్షుడు ప్రభుతేజ, చిత్తూరు నగర అధ్యక్షుడు జగన్,  పృథ్వి పాల్గొన్నారు.

# చంద్రబాబుది రాక్షస మనస్తత్వం-డిప్యూటీ సీఎం

కులాల మధ్య కల హాలను సృష్టించే వారిని, ఇదే రీ తిలో రాష్ట్రంలో కులాలను విభజించి వారి మధ్య కలహా లను సృష్టిస్తున్నారని, అతనిది మంచి మనస్తత్వం కాదని ఆయన అన్నారు. జగన్మోహన్ రెడ్డిని అంతం చేయాలన్న పెద్ద కుట్రే జరిగిందని, ప్రజల దీనిని గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో చంద్రబాబు నాయుడుకి తగిన రీతిలో బుద్ధి చెప్పనున్నట్లు ఆయన అ న్నారు. వెదురుకుప్పం మండలంలో ఎంతో అభివృద్ధి చేశా నని, ఇంకనూ అబి వృద్ధి చేయవలసిన పనులను ఉన్నా యని వాటన్నిటిని తన కుమార్తె కృపా లక్ష్మి ద్వారా చేపిం చనున్నట్లు వెల్ల డించారు. అనంతరం గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి కృపాలక్ష్మి మాట్లాడుతూ రానున్న సార్వ త్రిక ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుడు లాగా పని చేసి తన విజయానికి తోడ్పాటును ఇవ్వాలని కో రారు. బూత్ లెవెల్ లో కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి విజయా నికి దోహదం చేయాలని కోరారు. వెదురుకుప్పం మ ండలం నుండి 20 వేల ఓట్ల మెజార్టీ రానున్నట్లు గృహ సారథుల మండల కన్వీనర్ బట్టే సుబ్రహ్మణ్యం ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ పరిశీలకులు ఆనం ద రెడ్డి,జడ్పిటిసి సభ్యులు చలం పాలెం సుకుమార్, ఎంపీపీ నాగరాణి, వెదురుకుప్పం ఎంపీటీసీ రాధిక పుర ంధర్ రెడ్డి, పెరుమాళ్ళపల్లి ఎంపీటీసీ సభ్యులు తోకల మురళి రె డ్డి, స్టేట్ డైరెక్టర్లు పురుషోత్తం, మాధవరావు, మాజీ జెడ్పి టిసి సభ్యులు గోవర్ధన్ రెడ్డి, నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ నారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పద్మ నాభ రెడ్డి, మాజీ మండల పార్టీ ప్రెసిడెంట్ ధనంజయల్ రెడ్డి, వెదురుకుప్పం మాజీ సర్పంచ్ బత్తల చిరంజీవి రెడ్డి, మారేపల్లి మాజీ సర్పంచ్ పేట రమేష్ రెడ్డి, వైసిపి నాయకులు రోసి రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పైసలిస్తే గ్రామకంఠలే రిజిస్టర్ చేస్తున్న వైనం..

**పూర్తి వివరాల్లోకి వెళితే...**జిల్లా అధికార్లు సహాయ సహ కారాలతో పాకాల సబ్ రిజిస్ట్రార్ ఏకంగా  విలేజ్ రెవెన్యూ అధికారి  సీలు తయారీ చేసుకొని గ్రామ కంఠం భూములు రిజిస్టేషన్ చేసి విస్తీర్ణం బట్టి 50 నుంచి 1లక్షరూపాయలు వరకువసూళ్ళు చేస్తూ పలు అవినీతి,అక్రమాలకు, అవకత వకలకు చేస్తున్న ట్లు పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. ప్ర భుత్వ నిబంధనలు మేరకు  గ్రామ కంఠం భూములు రిజి స్టేషన్ చేయకూడదు. రిజిస్టేషన్ చేయాలంటే  గ్రామ పం చాయతీ , విలేజ్ రెవెన్యూ  అధికారిల గ్రామ కంఠం అను భవం లో ఉన్న వారికి  అనుభవ దృవీకరణ పత్రం రిజిస్ట్రా ర్ కార్యాలయంలో అందజేసి తద్వారా గ్రామ కంఠం భూ ములు రిజిస్టేషన్ చేయాల్సి  ఉంది. అయితే దీనికి భిన్న ంగా  జిల్లా అధికార్ల అండదండలతో పాకాల సబ్ రిజిస్ట్రేర్ అదే కార్యాలయంలో జూనియర్ ఆడిస్టెంట్‌గా విధులు నిర్వ హిస్తున్న పి.ఉదయ్ కిరణ్, అదే కార్యాలయంలో డ్యాకు మెంట్ రైటర్ ఉదయ్ కుమార్‌లు ముఠాగా తయారై  ఇష్ట రాజ్యాంగ  విఆర్ఓ,  సీలు తయారు చేసుకొని నకిలీ దృకరణ పత్రాలును తయారు చేసుకొని నకిలీ విఆర్ ఓ సీలు వేసి  ఏకంగా గ్రామ కంఠం రిజిస్టేషన్ చేసి  విస్తీర్ణం ,రైతులను బట్టి  రూ  50 వేల  నుంచి 1లక్షరూపాయలు వరకు వసూళ్ళు చేస్తున్నారని సర్వత్ర విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. మరో వైపు  విలేజ్ రెవెన్యూ అధికార్లు గ్రామ కంఠం భూమి అనుభవాదార్లు కు అనుభవ దృవీకరణ పత్ర ం మంజూరు చే స్తే  వి ఆర్ ఓ మంజూరు చేసిన దృవీర కరణ పత్రం లో  సర్వే నెంబర్లు మార్చి గ్రామ కంఠం భూ మిని రిజిస్టేషన్ చేసిన వైనం  పూతలపట్టు మండలం పి.కొత్తకోట రెవెన్యూ గ్రామ లెక్కల దాఖలలో సర్వే నెంబరు 11ను  చిగరపల్లి గ్రామం డోర్ నెంబరు 4-1లో  కె.సు బ్రమణ్యం కుమారుడు కె. గిరి అనే రైతు కు పి కొత్తకోట రెవెన్యూ గ్రామం విలేజ్ రెవెన్యూ శాఖ అధికారి (వి ఆర్ ఓ) మునిరత్నం  2024 ఏప్రిల్ 4 వతేది గ్రామ కంఠం భూమి అనుభవ దృవీకరణ పత్రం మంజూరు చేసియున్నారు. ఉత్త రం రవి భూమి, దక్షణం మోహన్  లీజాగా, తూర్పు గోవి ందయ్య భూమి, పడమర సి,సి రోడ్డు మధ్యలో గల 11 సర్వేనెంబరు నందు ఉత్తరం- దక్షిణం41 అడుగులు ,తూర్పు -పడమర65 అడుగులు ప్రభుత్వ భూమి కాబట్టి పాకాల సబ్ రిజిస్ట్రార్ , 235 సర్వే నెంబరుగా మార్చి గ్రామకంఠాన్ని ఒక లక్షరూపాయలు మామూళ్లుగా తీసుకోని రిజిస్టేషన్ చేసిన సంఘటనపేరు చెప్పటానికి ఇష్ట పడని పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ సిబ్బంది మేజర్ న్యూస్ కు సమాచారం ఇచ్చారు. ఈ విషయమై సంబంధిత పి.కొత్త కోట వి ఆర్ ఓ మునిరత్నం ను వివరణ కోరగా తాను పి.కొత్తకోట రెవెన్యూ గ్రామం చిగరపల్లి గ్రామానికి చెందిన  కె సుబ్రమణ్యం కుమారుడు కె గిరికి  11 సర్వే నెంబరు గల భూమికి సంభందించిన దృవీకరణ పత్రం మంజూరుచేశానని  అయతే 235 సర్వే నెంబర్  తాను దృవీరకరించి ఇవ్వలేదని మేజర్ న్యూస్ కు స్పష్టం చేశారు. అలాగే పాకాల సబ్ రిజిస్ట్రార్ ను వివరణ కోరగా  మౌనం దాల్చారు. పాకాల సబ్ రిజిస్ట్రార్, స్టాంపులు కార్యాలయ పరిధిలో ఐరాల,పులి చెర్ల,పెనుమూరు ,వెదురుకుప్పం, పా కాల, పూతలపట్టు తదితర మండలాలకు చెందిన రైతులు తన భూములను రిజిస్టేషన్ లు చేస్తున్నారు.  అందులో 60 శాతం మంది నిరక్ష రాసులు రైతులు రావడం గమనార్హం. దీనిని ఆశ్రగా తీసుకున్న సబ్ రిజిస్ట్రార్ అధికారి  ,ఒక ముఠా ను ఏర్పాటు చేసుకొని వి ఆర్ ఓ నకిలీ సీలు త యారు చేసుకొని గ్రామ కంఠాలు భూములను  పులి చెర్ల ,పూతలపట్టు మండలంలో అధికంగా రిజిస్టేషన్ చేసినట్లు తెలుస్తోంది. మరి కొన్ని గ్రామాల్లో  వి ఆర్ ఓ దృవీకరి ంచిన అనుభవ దృవీకరణ పత్రాలు లో సర్వేనెంబర్లు మార్చి లక్షలు రూపాయలు అక్రమంగా వసూళ్ళు చేసినట్లు సమా చారం. అదే విదంగా పాకాల సబ్ రిజిస్ట్రార్  అధికారి గ్రామ పంచాయతీ కార్యదర్శి లు,వి ఆర్ ఓ లు కు చెందిన నకిలీ దృవీకరణ పాత్రలు తయారు చేసుకొని  గ్రామీణ ప్రాంతాలలోని నిరక్షరాస్యత కల్గిన నిరు పేద లకు లోను లు తీసి ఇస్తామని మాయమాటలు చెప్పి లక్షలు రూపా యలు వసూళ్ళు చేసుకొని భూములు రిజిస్టేషన్ చేస్తున్నడం గమనార్హం. ఈ నకిలీ దృవీకరణ పత్రాలతో రిజిస్టేషన్‌లతో అక్రమంగా వసూళ్ళు  కోట్ల రూపాయలు ఆస్తులు బినామీ పేరుతో బెంగళూరు, తిరుపతి, చిత్తూరు  చైన్నె వంటి ప్రాంతాలలో అక్రమ ఆస్తులు ఉన్నాయన్నది  బహిరంగ రహస్యమే. నకిలీ గ్రామపంచాయతీ కార్యదర్శి, వి ఆర్ ఓ నకిలీ దృవీకరణ పత్రాలతో గ్రామ కంఠాలు ను రిజస్టేషన్ చేసిన పాకాల సబ్ రిజిస్ట్రార్ ,జూని యర్ అసిస్టెంట్, పి.ఉదయ్ కిరణ్,డ్యాకు మెంట్ రైటర్ ఉదయ్ కుమార్ లపై ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అవినీతీ  నిరోధక శాఖ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ కమీషనర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆదాయపు పన్ను శాఖ కమిషనర్ వారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చే స్తున్నట్లు పూతలపట్టు మండలం పాపినాయుని పల్లి గ్రామ స్థులు తెలిపారు. న్యాయం జరగకపోతే న్యాయస్థానాన్ని ఆ శ్రయిస్తామని తెలిపారు. ఇప్పటికైనా తిరుపతిజిల్లా కలెక్టర్ స్వయంగా పాకాల సబ్ రిజిస్ట్రార్, స్టాంపులు కార్యాలయ ంలో గత 6 నెలలు కాలంగా జరిగిన గ్రామ కంఠం భూ ములు రిజిస్టేషన్ పై సమగ్రమైన విచారణ  నిర్వహిస్తే మ రిన్ని అవినీతి  ,అవకతవకలు,అక్రమాలు  వెలుగు  చూస్తా యని వాటిని అరికట్టి  తగు చర్యలు తీసుకొని తమకు న్యా యం  పలువురు ప్రజలు  అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఉపాధి కూలీలను పెంచి లక్ష్యాలను పూర్తి చేయాలి-సంచాలకులు రాజశేఖర్



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న రాజశేఖర్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:**ఉపాధి కూలీలను పెంచి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని క్షేత్ర సహాయ సిబ్బందికి నీటి యాజమాన్య సంస్థ పథకా సంచాలకులు ఎం రాజశేఖర్ సూచించారు. మంగళవారం మండలంలోని బొమ్మేపల్లి, తిరుమలయ్య పల్లి పంచాయతీలలో జరుగుతున్న ఫిష్ పాండ్, ఫారంపండ్, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ సప్లై ఛానల్ పనులను ఆయన పరిశీలించారు. ఉపాధి కూలీలతో వేతనాలు సక్రమంగా వస్తున్నాయా లేదా దినసరి వేతనం ఎంత వస్తున్నదని అడిగి తెలుసుకున్నారు. కూలీల హాజరు ను తనిఖీ చేసి మరియు జరుగుతున్న ఉపాధి పనులను పరిశీలించారు. పనికివచ్చే వారందరికీ వంద రోజులు పనులు కల్పించాలని, ఎస్సీ ఎస్టీ డిజేబుల్ పర్సన్స్ కుటుంబాలకు ఎక్కువగా పని కల్పించాలని క్షేత్ర సహాయకు లకు సూచించారు. గ్రామపంచా యతీలలో పనికి రాకుండా ఉండేటటువంటి కుటుంబాల వారితో సమావేశాలు నిర్వహించి పనులకు వచ్చే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. లేబర్ మొగులైజేషన్లో రోజువారి లక్ష్యాలను సాధించడంలో వెనుకబడినటువంటి ఫీల్డ్ అసిస్టెంట్ ల పై క్రమశిక్షణ చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరికలు జారీ చేశారు. కార్యక్రమంలో క్లస్టర్ సహాయ పథక సంచాలకులు శోభన్ బాబు, ఎంపీడీవో వరప్రసాద్, ఈసీ ముందత్నం, ఏపీవో హిందూ, కంప్యూటర్ ఆపరేటర్ ముని కృష్ణ, సాంకేతిక సహాయకులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో బ్యాడ్మింటన్ ప్లేయర్ సింధు



శివయ్యను దర్శించుకున్న సింధు కుటుంబ సభ్యులు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల దర్శనానికి షటిల్ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు, వారికి శ్రీ మృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద పీవీ సింధు వారి కుటుంబ సభ్యులను శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి తీర్థప్రసాదాలను అందజేశారు. వేద పండితులు వేదమంత్రాలతో ప్రత్యేకంగా ఆశీర్వదించారు. టెంపుల్స్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్, సి.ఎస్.ఓ నాగ భూష ణం యాదవ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## త్రాగునీటిని పొదుపుగా వాడుకోవాలి

### పంచాయతీ కార్యదర్శి మణి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:**కార్వేటినగరం మేజర్ పంచాయతీలో నివసిస్తున్న ప్రజలు వీటిని పొదుపుగా వాడుకోవాలని పంచాయతీ కార్యదర్శి మణి అన్నారు. కార్వేటి నగర్ మేజర్ పంచాయతీ కార్యాలయం ఆవరణలో త్రాగునీటి సమస్యపై గ్రామసభను స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యదర్శి మాట్లాడుతూ వేసవిలో విపరీ తంగా ఉన్న కారణంగా నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు సూచించారు. త్రాగునీటి పైపులు లీకేజ్ ఉన్నట్లయితే, ట్యాపుల ద్వారా ద్వారా లీకేజీ, వెంటనే తమకు సమాచారాన్ని తీస్తే సమస్యను పరిష్కరిస్తామన్నారు. మురికి కాలువలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గ్రామాలలో ఎవరికైనా జబ్బు చేస్తే వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స చేసుకోవాలన్నారు. వడదెబ్బకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పంచాయతీ సిబ్బంది పాల్గొ న్నారు.

## వైభవంగా లలిత సహస్రనామం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తి శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అసోసియేషన్ సభ్యులు ఆధ్వర్యంలో లలితా సహస్రనామం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు.



# సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించండి



**సోమల,మేజర్ న్యూస్:**వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ఏఎంసీ మాజీ చైర్మన్లు అమాస మోహన్, నాగేశ్వరరావు,వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గంగాధరం రాయల్,సింగిల్ విండో మాజీ చైర్మన్ మొగిళప్పగారి శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మండలంలోని పెద్ద ఉప్పరపల్లె, నెల్లిమం ద,సోమల పంచాయతీలోని వివిధ గ్రామాల్లో పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు గూర్చి వివరించారు. జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలతో అన్ని వర్గాలు అభివృద్ధి చెందినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు యధావిధిగా కొనసా గా లంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాల న్నారు .అనంతరం ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో వారికి అందజేసిన లబ్దిని వివరిస్తూ పుంగనూరు నియో జకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డిల ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో వైస్ ఎంపీపీ ప్రభాకర, మాజీ ఎంపీటీసీ రమణయ్య, మాజీ సర్పంచ్ శ్రీరాములు,మాజీ సోమల 2 సర్పంచ్ వసంతమ్మ, వాటర్ షెడ్ వైస్ చైర్మన్ పీఎల్ఆర్ రాజారెడ్డి,మాజీ ఎంపీటీసీ జిలానీ,మాజీ సర్పంచ్ బషీర్, మండల మైనారిటీ అధ్యక్షుడు మస్తాన్ వలీ,నేతలు బెంగళూరు సాంబయ్య,వెంకటరమణ,ఐలా సురేంద్ర, అ డుసుపల్లె సురేంద్ర, అటో ప్రసాద్,చక్రపాణీ,గన్నా పురుషోత్తం,మల్లికార్జన రెడ్డి,వసీం,నియోజకవర్గ సోషల్ మిడీయా కో కన్వీనర్ షేక్ బాషా,రాంబాబు ,శ్రీకాంత్, గురుప్రసాద్,సుబ్బుయాదవ్, ఎగువపల్లె బాలాజీ,నడిగడ్డ వెంకటరమణ, సోమశేఖర, శెట్టివారి నాగరాజ,బ్యాటరి మ స్తాన్,జాకీర్,కాలనీ,ఖాజావలీ శ్రీరాములు, బాలాజీ, గుట్టా కేశవ,బాలు,అక్బర్,రామకృష్ణ ఆటో మునిరాజ, దశరదయ్య ,ఇర్ఫాన్,పాల్గొన్నారు

## జింకపై వీధి కుక్కల దాడి



**కోట, మేజర్‌న్యూస్** కోట మం డలం చిట్టెడు గ్రామంలో దాహార్తిని తీర్చుకునేందుకు వచ్చినజింకపై మంగళవారం వీధి కుక్కలు దాడి చేశాయి. తప్పించుకునే ప్రయత్నంలో సమీపంలో ఉన్న నేల బావిలో జింక పడిపోయింది. గ్రామస్తులు సమాచారాన్ని అగ్నిమాపక అధికారులకు తెలియజేయడంతో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని బావిలో పడ్డ జింకను బయటకు తీ శారు. వెంటనే చిట్టేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రా థమిక చికిత్స చేయించి గ్రా మస్తులు, ఫైర్ సిబ్బంది అ టవీ శాఖ అధికారులకు జింక ను అప్పగించారు. అటవీ శాఖ అధికారులు జింకను కొం డుగుంట అడవుల్లో విడి చిపెట్టారు. అటవీ ప్రాంతంలో వన్యప్రాణులకు తాగునీటి ఏర్పాట్లు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్య క్రమంలో అటవీ శాఖ అధికా రులు సుకన్య, రవి అగ్ని మాపక శాఖ అధికారి హరీష్, సిబ్బంది నరసింహ, శ్రీ హరి ,సునీల్ ,దేవా పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి

## బాలుపల్లిలో అతి సార!

### గ్రామానికి చేరుకున్న వైద్య సిబ్బంది

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:**వెదురు కుప్పం మండల ంలోని బాలుపల్లి గ్రామంలో అతిసార వ్యాధి విజృంభి ంచినట్లు సమాచారం తెలుసుకున్న జిల్లా వైద్యాధికారి రవి రాజు మంగళవారం ఆ గ్రామాన్ని సందర్శించారు. గ్రామంలో వడదెబ్బ తాకిడికి విరోచనాలు అయినట్లు తెలుసుకున్నారు. పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందంతో కలిసి చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. వడదెబ్బ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన వివరించారు. ప్రజలకు మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఓటుహక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

**సోమల, మేజర్‌న్యూస్:**రాజ్యంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఏపీయం శివ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం సోమల వెలుగు కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీయం మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఓటు వినియోగించు కోవాలని వివరించారు. అంతే కాకుండా ప్రతి సంఘ సభ్యురాలి కుటు బంలోని ఓటర్లును కూడా చైతన్య పరచాలని కోరారు. కార్యక్రమంలో సీసీలు నరసింహులు, గంగోజి తదితరులు పాల్గొన్నారు.




ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న ఏపీఎం శివ

## శ్రీవారిని దర్శించుకున్న వైసీపీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు



**తిరుమల మేజర్ న్యూస్ :**ముఖ్యమంత్రిపై రాళ్ళతో దాడి చేయడం హేయమైన చర్య.బస్సు యాత్ర కొనసాగకుండా భయపెట్టాలని హత్యా ప్రయత్నం చేయాలని ఒక రకమైన కుట్రతో దాడి చేశారు.జగన్ మో హన్ రెడ్డికి వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే ఈ దాడి చేశారు.దీని బాధ్యతగా తీసుకోకుండా ప్రజలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు ప్రతిపక్షాలు చే స్తున్నాయి.జరిగిన దాడిని అపహాస్యం చేస్తూ. జగన్ పై సభల్లో విమర్శలు చేయడమే ప్రతిపక్షాలు పనిగా పెట్టుకున్నాయి.చంద్రబాబు ప్రసంగాలు చూస్తే రెచ్చాగొట్టే విధంగా ఉన్నాయి%ా%. ప్రతి రోజు ఈ సీకి చంద్రబాబు పై పిర్యాదు చేస్తున్నాం .రాళ్లతో కొట్టమని గిల్లమని ప్ర జలను రెచ్చగొడుతున్నారు.ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చే స్తు న్నారు.ఓడిపోతామన్న కోపంతో సీఎం జగన్ పై దాడి చే యించారు.వైసీపీ పథకాలను కాపీ కొట్టి నేను ఇస్తాను అంటే ప్రజలు నమ్మరు.ప్రతిపక్షాల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదు.చెప్పిందే జగన్ చేస్తున్నారు 175/175 వైసీపీకి రావడం ఖాయం.పవన్ కళ్యాణ్, లోకేష్, పురందేశ్వరి, సుజనాచౌదరి, సీఎం రమేష్ ఓడిపోవడం ఖాయం. చంద్రబాబుకు డిపాజిట్ రావు అని తిరుమల దర్శనం అనంతరం గుడి ముందు మాట్లాడిన ఎమ్మెల్యే మల్లాది విష్ణు.

## హస్తం గుర్తుకు ఓటెయ్యండి

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోతుకుంట రాజేష్ నాయుడుం

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటెయ్యాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోతుగుంట రాజేష్ నాయుడు సూర్య ప్రతినిధితో తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఇందిరమ్మ సంక్షేమ పథకాలు ద్వారా అభివృద్ధి చెందారని తెలిపారు, గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 35 వేల ఇందిరమ్మ ఇల్లులు మంజూరు చేసామని, శ్రీకాళహస్తి పట్టణం 35 వార్డులలో ఇంటి స్థలం లేని నిరుపేదలకు రాజీవ్ నగర్ లో పదివేల మందికి ఇంటి పట్టాలు మంజూరు చేయడం జరిగింది, కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో ప్రతి గ్రామానికి సిమెంట్ రోడ్లు తారు రోడ్లు వేసి అభివృద్ధి చేసేమని తెలిపారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మన్నవరం బెల్ ఫ్యాక్టరీ తిరిగి తీసుకువస్తామని తెలిపారు, శ్రీకాళహస్తి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చేసే విధంగా చేస్తామని తెలిపారు,

## అమర్నాథరెడ్డిని కలిసిన మండల నాయకులు



అమర్నాథరెడ్డిని కలిసిన మండల టీడీపీ నాయకులు

**కార్వేటి నగరం (మేజర్ న్యూస్) :** గంగాధర నెల్లూరు నియోజక వర్గం ఎస్.ఆర్.పురం మండలం శెట్టి వానత్తం,మరియు వేణు గోపాల పురం పంచాయతీల్లో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం లో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు అమర్నాథ్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ డాక్టర్ థామస్, ఎం.పి.అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాద్ రావు ,కార్వేటి నగరం మండలం తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు చెంగల రాయ్ యాదవ్,రాష్ట్ర రైతు కార్యనిర్వహక కార్యదర్శి జనార్ధన రాజు,జిల్లా రైతు అధ్యక్షులు నాగేశ్వర రాజు,నియోజక వర్గం బి.సి.సెల్ అధ్యక్షులు రవి యాదవ్,జిల్లా మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ .సందాని,అన్నామలై,ధనగిరి, పాల్గొన్నారు.

## గ్రామ దేవత శ్రీ బంగారమ్మ కు ప్రత్యేక పూజలు



**కార్వేటినగరం(మేజం్‌న్యూ స్):**కార్వేటినగర ంలో వెలసిన గ్రామ దే వత శ్రీ బంగారమ్మ ఆలయంలో మంగళవారంఉదయం అమ్మ వారి కి అభిషేకం ప్రత్యేక పూ జలు నిర్వహిం చారు. మధ్యాహ్నం ఆల యం వద్ద మహిళ లు భక్తిశ్రద్ధలతో పొంగళ్ళు పెట్టి నైవేద్యం సమర్పించి, రాహుకాలం పూజలు కుంకుమా ర్చ నలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్య క్షులు కొప్పేటి ప్రసాద్,ప్రధాన కా ర్యదర్శి చంద్రశేఖర్,ఉపాధ్యక్షులు రంగనాథమొద లియార్, కమిటీ సభ్యు లు భక్తులు అధిక సం ఖ్యలో పాల్గొన్నారు.

## కాట్మండు వర్సిటీతో మహిళా వర్సిటీ ఎంఓయు ఒప్పందం



కాట్మండు వర్సిటీతో ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న విసి భారతి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**కాట్మండు యూనివర్సిటీతో శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఒప్పందం కుదుర్చుకున్నారు. అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్, ఐసిఎఫ్ఏఐ సంయుక్తంగా 98వ అన్యువల్ జనరల్ సమావేశం, వైస్ చాన్సలర్ నేషనల్ కాన్ఫరెన్స్ ఈనెల 15 నుంచి రెండు రోజులు పాటు హైదరాబాదులో జరగనుంది. ఈ కార్యక్రమానికి శ్రీపద్మావతి మహిళా వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి భారతి ఖాట్మండు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ బోలా తప, కాట్మండు యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ అవగాహన ఒప్పందం ద్వారా రెండు యూనివర్సిటీల మధ్య రీసెర్చ్ కొలాబ రేషన్స్, ఫ్యాకల్టీ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్స్, స్టూడెంట్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్స్, డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్స్ వంటి అంశాల ద్వారా రెండు యూనివర్సిటీలు ఒకదానితో ఒకటి సహకరించుకుని ఎన్ ఈ పి ట్వంటీ ట్వంటీ ద్వారా ఉన్న ఆబ్జెక్టివ్స్ ను పరిష్కరించుకుంటామని తెలిపారు.

## త్రాగు నీటి ఎద్దడి నివారణ చర్యలపై సమీక్ష

**కోట, మేజర్‌న్యూస్:**కోట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శంకరయ్య , తహసిల్దార్ నాగరాజా రావు అధ్యక్షతన మంగళవారం త్రాగునీటి ఎద్దడి నివారణ చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఐసీసీ యాక్టివిటీస్ పై అవగాహన కల్పించారు. వేసవిలో వచ్చే వడగాలులకు ప్రజలు కు ఎలాంటి ఇబ్బందులు తలెత కుండా గ్రామ పంచాయితీల స్కీముల నిర్వహణపై తీసుకోవలసిన జా గ్రత్తలను వివరించారు. సేవ్ వాటర్ కార్యక్రమమును ప్రజల్లోకి తీసుకెళ్లడం, స్థానిక "కేబుల్ ఛానల్" నందు ప్రకటనలు ఇప్పించడం, సేవ్ వాటర్ బ్యానర్లను ఏర్పా టు చేయడం, ప్రతి గ్రామపంచాయతీలో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేయడం వంటి కార్యక్రమాలను నిర్వహించి ప్రజలలో త్రాగు నీ టి ఎద్దడి పై అవగాహన కల్పించాలని తెలిపారు. ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈ హేమంత్ కుమార్, ఈవో పి ఆర్ డి శ్రీనివాసులు, పంచాయితీ సెక్రటరీలు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలు ఇస్తున్న తహసీల్దార్ నాగరాజు

### సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో

# యం సి సి,ఎక్సపెండెచర్ టిమ్స్ రోల్ ముఖ్యమైనది

### అసెంబ్లీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు



మాట్లాడుతున్న రిటర్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్ మేజర్ న్యూస్ :** ఎన్నికల నిర్వహణలో యం సి సి,ఎక్సపెండెచర్ టిమ్స్ రోల్ చాలా ముఖ్యమైనది ని జిల్లా జాయింట్ కలెక్టర్ 172,చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటన్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశం హాల్ నందు డి ఎస్పీ లా ఆర్డర్ నోడల్ ఆఫీసర్ రాజగోపాల్ రెడ్డి, తో కలసి 172 చిత్తూరు, నియోజకవర్గానికి సంబంధించిన 18 నుండి 25 వరకు నామినేషన్లు స్వీకరణ, నామినేషన్లు పరిశీలన,నామినేషన్ ఉపసంహరణ ఎఫ్ ఎస్ టి,వి వి టి,ఎస్ ఎస్ టి,వి ఎస్ టి, యం సి సి,ఎక్సపెండెచర్ టిమ్స్ నోడల్ ఆఫీసుర్లు రూట్ ఆఫీసర్లు, మరియు సెక్టోరియల్ ఆఫీసర్లు నిర్వహి ంచవలసిన విధుల పై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో యం సి సి,ఎక్సపెండెచర్ టిమ్స్ బాధ్యత చాలా ముఖ్యమైనదని తెలిపారు. గత నెల 16 న ఎన్నికల కమిషనర్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందని,అప్పటి నుండి మోడల్ కోడ్ అఫ్ కాంటాక్ట్ ఆములలో ఉందని తెలిపారు. ఈ నెల 18 న గురువారం రిటన్నింగ్ అధికారి ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని,18 నుండి 25 వరకు నామినేషన్లు ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం జెసి సమావేశం హాల్ నందు 172,చిత్తూరు అసెంబ్లీ కి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందన్నారు.నామినేషన్లు వేసే అభ్యర్థి వారి ఇంటి నుండి బయలుదేరినపటి నుండి ప్రతి పైసా ఖర్చు అభ్యర్థి ఖాతాకు జమచేయడం జరుగుతుందన్నారు.ఎఫ్ ఎస్ టి,ఎస్ ఎస్ టి,వి ఎస్ టి తో పాటు గా యం సి సి,ఎక్సపెండెచర్ టిమ్స్ విధుల నిర్వహణలో ఎలాంటి రాజీ పడకుండా జాగ్రత్తగా విదులు నిర్వహి ం ఆచాల న్నారు. 18 నుండి ముఖ్య పార్టీల పై వందశాతం నిగా పెట్టాలని, అవసరమైతే టిమ్స్ ను పెంచుకోవలన్నారు. 24 / 7 గా షిఫ్టుల గా విధులు నిర్వహించని సంబందితా నోడల్ అధికారులను ఆదేశించారు.మళ్ళీ ఒక్కసారి నియోజకవర్గ పరిధిలో సెక్టోరియల్, రూట్ అధికా రులు,యం పి డి ఓ లు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని పరిశీ లించాలని,ఇంకా కొన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల ఉన్నాయా లేదాని పరిశీలించి ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పూర్తి చేయిం చాలని యం పి డి ఓ లను ఆదేశించారు.ఎఫ్ ఎస్ టి,ఎస్ ఎస్ టి,వి ఎస్ టి,యం సి సి, ఎక్సపెండెచర్ టిమ్స్ తహశీల్దార్ కార్యాల య ం నుండి రేట్ చార్ట్ తీసుకోవాలని సంబ ం దితా టిమ్స్ నోడల్ అధికారులను ఆదేశిం చా రు.ఎన్నికల విధులకు కేటాయించిన పి ఓ లు, ఏ పి ఓ లు,ఓ పి ఓ లకు ఆర్డర్ కాపీలను వెం టనే పంపించాలని మాన్ పవర్ టీం నోడల్ అధికారిని ఆదేశించారు. వాహనాలకు ఇచ్చిన అనుమతి కాపీని సంబందించిన వాహనం పై అతికించాలన్నారు. అనుమతి లేని వాహనాల ను వెంటనే సీజ్ చేయాలని, ప్రచార కరప త్రాల పై ప్రింటర్స్ పేరు ఉండాలన్నారు. రాజ కీయ పార్టీలు ప్రచార సమయం లో బాణాసంచాలు కాల్చాటకు ఎలాంటి అనుమతులు లేవని, ఎవరైనా బా ణాసంచా లు కాల్చితే వారి పై కేసు నమోదు చేయాల న్నారు.ఇప్పటి వరకు సిజింగ్ చాలా తక్కువుగా చేయ డం జరిగిందని, ఎఫ్ ఎస్ టి,ఎస్ ఎస్ టి,వి ఎస్ టి టిమ్స్ బాధ్యత తో పని పని చేయాలన్నారు.ఎన్నికల పరి శీలకులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తారు వారు ప్రతి పరిశీకిస్తారని,అప్పుడు ఎక్కడైనా యం సి సి వైలేషన్ జరుగుతుందని పరిశీలకులు మా దృష్టి కి వస్తే సంబందితా టిమ్స్ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. మీరు చేసిన ప్రతి పనీ రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. ప్రతి రోజు రాత్రి 7 గంటలకు టేలి కాన్ఫరెన్స్ తీసుకోవడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ జె. అరుణ. చిత్తూరు గుడిపాల మండలాల తహశీల్దార్ లు శ్రీనివాసులు రెడ్డి,విజయలక్ష్మి, ఎంపీడీవోలు సుధాకర్ రెడ్డి,రాజా శేఖర్ రెడ్డి,సెక్టోరియల్, రూట్,ఆఫీసుర్లు, వివిధ రకాల టిమ్స్ నోడల్ అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు

## కల్పవృక్ష వాహనంపై ఊరేగిన మువ్వగోపాలుడు



ప్రత్యేక అలంకరణలోస్వామివారు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ఆవరణంలో ఉన్న శ్రీరామనవమి వార్షి బ్రహ్మో త్సవాల భాగంగా రెండో రోజు సాయంత్రం స్వామివారు కల్ప వృక్ష వాహనంపై అధిరోహించి ము వ్వగోపాలుడు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మంగళవారం ఉదయం ఆలయంలో సుప్రభాత తో సేవతో మేల్కొల్పి శుద్ధి తో మాల సేవ కొలువు పంచాంగ శ్రవణం అర్చన మొదటి గంట కా ర్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవమూర్తులకు పాలు పెరుగు తేనె చందనం హరిద్రవంతో కూడిన స్థాపన తిరుమంజనం నిర్వహిం చారు. సాయంత్రం ఉత్సవమూర్తులకు పూజలు సేవ కార్యక్రమాన్ని వేద పండితులు నిర్వహించారు. అనంతరం సాయంత్రం వచ్చే మూతులు కల్పవృక్ష వాహన పై అధిరోహించి సర్వాంగ సుం ద రంగా అలంకరించుకొని భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూర హారతి ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ఊరేగింపు అ నంతరం స్వామివారికి ఏకాంత సేవ నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఏఈఓ పార్థసారథి, ఆలయ అధికారి సురేష్ కుమార్, షరాబు బాబు సురేష్ , ప్రధాన అర్చకులు దాశరధి, ప్రసాద్ సిబ్బ ంది, ఆలయం చుట్టూ విద్యుద్దీపన ఏర్పాటు చేశారు. పాల్గొన్నారు.

## హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయండి - కన్నలి గ్రామస్తులు



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:**తొట్టంబేడు మండలం పెద్ద కన్నలి గ్రామంలో ఆరు లైన్ల జాతీయ రహదారి పక్కనే ఉన్న స్థలాలకు భారీ డిమాండ్ వచ్చింది. ఇదే అధునుగా తీసుకున్న కొందరు భూ కబ్జాదారులు కాలవ పొరంబోకు స్థలాన్ని కబ్జా చేయాలని అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఇందులో భాగంగా కొందరు సచివాలయం సమీపంలో ఉన్న కాలువ పొరంబోకు భూమిని కొందరు అక్రమ నిర్మాణాల చేపడుతున్నారని పలు పత్రికలలో ప్రచురితం అయిన సందర్భంగా రెవిన్యూ అధికారులు వెను వెంటనే స్పందించి వారికి నోటీసులు జారీ చేయడం జరిగింది. అయినప్పటికీ ఆక్రమనలు ఆగడం లేదు. రెవెన్యూ అధికారులు స్పందించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కన్నలి గ్రామస్తులు కోరుతున్నారు.

## సైకిల్ గుర్తుకు ఓటెయ్యండి

### తెలుగుదేశం మహిళ నేత బొజ్జల రిషిత రెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**శ్రీకాళహస్తి నియోజకవర్గం ఏర్పేడు మండలం ఏర్పేడు పంచాయతీ నందు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ – జనసేన –బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి ఏర్పేడు మండలం, ఏర్పేడు పంచాయతీ ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. వేలాది మంది నాయకులు కార్యకర్తలు ప్రజలు ప్రచారంలో పాల్గొనడం చూస్తే విజయం ఏకపక్షం కాయం అని తెలుస్తుంది. ఏర్పేడు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారెడ్డి, దానంజయులు నాయుడు, నాగరాజ్ నాయుడు, నియోజకవర్గ మహిళా అధ్యక్షు రాలు కృష్ణ వేణి, గోల్డ్ మెన్ చౌదరి, సి బాలాజీ, నిరంజన్, మునీ య్య, బీజేపీ, జనసేన శైలజ, కిరణ్ మండల నాయకులు, పాల్గొన్నరు.



పార్టీలోకి చేరిన వారితో బొజ్జల రిషితారెడ్డి

# ద్రావిడవర్సిటీ మహిళా ఉద్యోగిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు



ఫిర్యాదు చేస్తున్న తాత్కలిక ఉద్యోగులు

**గుడిపల్లి, మేజర్‌న్యూస్:**ద్రావిడ విశ్వవిద్యాలయంలో తాత్కాలిక పద్ధతిలో పనిచేస్తున్న అటెండర్ భాగ్యలక్ష్మి పై వర్సిటీ 200 మంది తాత్కలిక ఉద్యోగులు గుడిపల్లి పోలీస్ స్టేషన్లో మంగళవారం ఫిర్యాదు చేశారు. వర్సిటీలో వదిన నిర్వహిస్తున్న తాత్కాలిక ఉద్యోగులకు గత ఎనిమిది నెలలుగా జీతాలు అందకపోవడంతో నిరసనలు తెలియజేస్తున్నారు. అయితే రిజిస్ట్రార్ కు అనుకూలంగా కొంతమంది తాత్కాలిక ఉద్యోగులు జీతాలు లేకపో యినా విధులు నిర్వహిస్తూ అధికారులకు సహకరిస్తున్నారు. దీంతో తాము వర్సిటీకి వందలాది ఎకరాలు భూములు అందించి చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తూ గత ఎనిమిది నెలలుగా జీతాలు అందక అవస్థలు పడుతుంటే కొందరు ఉద్యోగులు మాత్రం తాత్కాలిక పరిధిలో పని చేస్తూనే వర్సిటీ అధికారులకు లాలూచీపడి విధులు నిర్వహించడం పట్ల ప్రశ్నించారు. ఇనపదంలో మంగళవారం తమల విభాగంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న భాగ్యలక్ష్మి నీ తోటి ఉద్యోగులందరూ తమ కందరికీ జీతాలు లేక అవస్థలు పడుతున్నామని.. తాత్కాలిక పద్ధతిలో పనిచేస్తున్న నీవు సైతం సహకరి ంచాలని కోరారు. దీంతో అలసిపోయిన సంబంధిత అటెండర్ భాగ్యలక్ష్మి పెద్ద ఎత్తున కేకలు వేస్తూ అరుస్తూ ఉద్యోగులను భయభ్రాంతులకు గురి చేసే ప్రయత్నం చేసింది. దీంతోపాటు కొందరు ఉద్యోగులపై కావాలని తప్పుడు కేసులు పెట్టే ప్రయత్నం చేస్తుందని.. ఉద్యోగులు వాపోయారు. దీంతో 200 మంది తత్కాలిక ఉద్యోగులు గుడిపల్లి పోలీస్ స్టేషన్కు చేరుకుని అటెండర్ భాగ్యలక్ష్మి పై ఫిర్యాదు చేశారు. వర్సిటీలో రిజిస్ట్రార్ అండతో కొందరు ఉద్యోగులు రెచ్చిపోతున్నారని తమకు న్యాయం చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.

# బ్రాహ్మణులపై సీఎం జగన్ చరగని సంతకం

**- క్రిమినల్ మైండ్‌తో నేరచరిత్ర కలిగిన పార్టీ టీడీపీ... - బ్రాహ్మణుల దగా చేసింది చంద్రబాబే**

**- రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా ఎంచి సామాజిక ధర్మ పాలనతో బ్రాహ్మణ సంక్షేమంపై ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్ రెడ్డిది చెదరని సంతకమని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు, ఉపాధ్యక్షుడు, ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. మంగళవారం తిరుపతిలో ఓ ప్రైవేటు హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా పథకా అమలు కోసం ఐదేళ్లలో కేవలం 216.57 కోట్లు ఖర్చు చేస్తే వెస్ఆర్సీపీ ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.780.94 కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. గతంలో కేవలం 50 వేల మంది బ్రాహ్మణులకు లబ్ధి చేకూరితే ప్రస్తుత వైఎస్ ఆర్సీపీ ప్రభుత్వంలో లక్షా 31వేల మంది బ్రాహ్మణ కుటుంబాలకు కార్పొపరేషన్ ద్వారా వివిధ పథకాలలో లబ్ధి చేకూరిందన్నారు. బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా 100 కోట్లు రుణాలు అందించి బ్రాహ్మణులు ఆర్థికాభివృద్ధికి చేయూతనిచ్చిన చరిత్ర జగన్ ప్రభుత్వంకే దక్కిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వం కన్నా వంద శాతం బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి చేసిన బ్రాహ్మణుల పక్షపాతి వైఎస్.జగన్మోహన్రెడ్డి అని తెలిపారు. చంద్రబాబుకి బ్రాహ్మణ సామాజిక వర్గమంటే మొదటి నుంచి చిన్న చూపు ఉందని, ఇప్పటి వరకు బ్రాహ్మణ సామాజిక వర్గానికి ఒక్క ఎమ్మెల్యే, ఎంపీ సీటు కేటాయించలేదని, అలాంటి మీకు బ్రాహ్మణులను ఓట్లు అభ్యర్థించే నైతిక హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. టీడీపీ పాలనలో బ్రాహ్మణ కార్పొరేషను పూర్తిగా నిర్వీర్యం చేసిన చంద్రబాబు పేద అర్చక, పురోహితుల గొంతు కోశారని ఆరోపించారు. టీడీపీ నేతలకు చిత్తశుద్ధి ఉంటే మీ హయాంలో బ్రాహ్మణ సామాజిక వర్గానికి అందించిన సంక్షేమంపై మాట్లాడాలని డిమాండ్ చేశారు. వాస్తవాలు చర్చించే దైర్యం కూటమి నేతలకు లేక గ్లోబల్ ప్రచారంతో ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నానికి పాల్పడడం దుర్మార్గమన్నారు. ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ముఖ్యమంత్రి పట్ల బాబు, కూటమి నేతలు రెచ్చగొట్టే ధోరణిలో పరుష పదజాలంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దీనిపై ఈసీ సీరి యస్ అయినా వారి తీరు మారకపోవడం వారి విజగారుడు రాజకీయాలకు నిదర్శనమన్నారు. 2014లో ఇచ్చిన 600కిపైగా హామీలు నెరవేర్చని కూటమి నేతలు నేడు ఎన్నికల్లో ఏ ముఖం పెట్టుకుని ప్రజల ముందకు వస్తున్నారని ప్రశ్నించారు. వైఎసప్.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రం అన్ని రంగాల్లో ముందంజలో ఉందన్నారు. గత టీడీపీ హాయంలో 11.77 శాతం ఉన్న పేదరి కాన్ని 2022-23 నాటికి 4.19 శాతానికి తగ్గించిన ఘనత సీఎం జగన్ ప్రభుత్వందేనన్నారు. అధికార దాహంతో పెట్రేగిపోతున్న చంద్రబాబు జగనన్న నవరత్నాల పథకాలను కాపీ కొట్టి బాబు సూపర్ సిక్స్ పథకాలంటూ ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మూడు సారు ముఖ్యమంత్రిగా చేసి ప్రజలకు ఏం కావాలో చంద్రబాబు కనీసం తెలుసుకోలేకపోయారని, బాబు ఆల్ ఫ్రీ స్లోగన్ 2009 లోనే అట్టర్ ఫ్లాప్ అయిందన్నారు. బ్రాహ్మణ సామాజిక వర్గానికి రానున్న రోజుల్లో మరింత మేలు చూకూరాలంటే మళ్లీ జగన్ ప్రభుత్వం ఎంతో అవసరమన్నారు. రాష్ట్రంలోని బ్రాహ్మణులందరూ ఐక్యతతో సంక్షేమ సారధి వైఎస్.జగన్మోహన్ రెడ్డికి అండగా నిలిచి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకునేందుకు కృషిచేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో భీమాస్ అశోక్, సీఆర్కె శేషగిరిరావు, కె. విజయ్ కుమార్, జీఆర్ పుష్పలత, ఎం.మహేష్, సీవీ.సరళ, వేదం హరి, వెంకట పెరుమాళ్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు

# చంద్రగిరిలో అక్రమాలపై గళమెత్తిన పులివర్తి నాని

**- జనసంద్రంగా మారిన చంద్రగిరి - టీడీపీ జనసేన బీజేపీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలో గంజాయి రౌడీయిజం దౌర్జన్యాలు రాజ్యమేలుతున్నాయని, ఎమ్మెల్యే భాస్కర్ రెడ్డి అందుకు సహకరిస్తున్నారని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నియోజకవర్గంలో జరుగుతున్న దౌర్జన్యాలు, రౌడీయిజం, గంజాయి అమ్మకాలు, శాంతి భద్రతల పరిరక్షణ పై టిడిపి బిజెపి జనసేన ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తం నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట ముని, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర్ల మనోహర్, మండల పార్టీ అధ్యక్షులు మురళి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ ర్యాలీ నిస్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,యువత భవిష్యత్తుకోసం, ఆడబిడ్డల భద్రత కోసం, చంద్రగిరి ప్రశాంతత కోసం ప్రజల్లో మార్పు రావాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గంజాయి అమ్మకాలను ప్రోత్సహిస్తుందని, గంజాయి అమ్ముతున్న వారికి ఎమ్మెల్యే భాస్కర్ రెడ్డి అండగా ఉన్నారని విమర్శించారు.గంజాయి భూతాన్ని తరిమేద్దాం, చంద్రగిరి అభివృద్ధికి దోహదపడుదాం అంటూ నాని ప్రజలకు పిలుపునిచ్చారు.రౌడీయిజం, గంజాయి రహిత పాలన బాధ్యత అంటూ కెరటమై నాని తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. చంద్రగిరి'ని నాశనం చేస్తున్న అవినీతి, అరాచక, అనైతిక, అసమర్ధ పాలకుల పీచమణిచే మహోగ్రశక్తిగా యువజనం కదం తొక్కాలి. కులాలు, మతాలు, కుట్రలు, కుతంత్రాలు, నిర్బంధాలతో నలిగిపోతున్న నియోజకవర్గాన్ని కాపాడేందుకు అందరూ ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. అక్రమ సంపాదన, భూములు కబ్జాలు, దౌర్జన్యాలు, గంజాయి విక్రయాలు, రౌడీయిజంతో నియోజకవర్గాన్ని అధోగతిపాలు చేశారన్నారని ఆరోపించారు. ఈ ర్యాలీలో బిజెపి టిడిపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వైఎస్ జగన్‌ని రెండోసారి ముఖ్యమంత్రిని చేద్దాం

**- ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 2024 సార్వత్రిక ఎన్నికల యుద్ధానికి సిద్ధమంటూ 6వ వార్డులో అడుగుపెట్టిన ఎమ్మెల్యేకి ముందుగా పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ గజమాలతో ఘనస్వాగతం తెలిపారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రానున్న ఎన్నికల్లో మా సంక్షేమం కోసం అనునిత్యం శ్రమించిన జగనన్నకు ఓటు వేసి మిమ్మల్ని ఆశీర్వదిస్తామని భరోసానిచారు. బృందావన్ కాలనీలో సుమారు 60 మంది తెలుగుదేశం పార్టీ నుండి వైకాపాతీర్థం పుచ్చుకున్నారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి,పగడాల రాజు, వయ్యాల కృష్ణ రెడ్డి,చిట్టివెలు జయ గోపాల్, తిరుకాల మల్లికార్జున గౌడ్, నాని, జయదేవన్ గిరి, శంకరయ్య, మునిబత్తయ్య, మురళీకృష్ణ, సదాశివరెడ్డి, వెంకట్రావు, గౌడ్, గోపి, సతీష్, ఆంటోనీ, సునీల్, రెడ్డి పల్లి మురళి, దాము, మేకల జయరామ్ యాదవ్, సునీల్,వెంకీ, కన్నయ్య వేలు,ఆంటోనీ, సతీష్, బుజ్జి రెడ్డి, ముత్తు, మధు రెడ్డి, కార్తీక్, హేమంత్, అనిల్, శ్రీరాముల, సాయి రెడ్డి, సందీప్ రెడ్డి, మురళీకృష్ణ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, చందు, ఢిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.



వైయస్సార్ పార్టీ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి

# అన్ని వర్గాల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యం

**- మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి**

**ఎస్ఆర్ పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని శెట్టివానత్తంపల్లి గ్రామంలో మంగళవారం నాడు ఎన్డీఏ కూటమి చిత్తూరు పార్లమెంట్ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, పలమనేరు ఎమ్మెల్యే అభ్యర్థి అమర్నాథ్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు శెట్టి వానత్తం గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. దగ్గుమళ్ళ ప్రసాదరావు,అమర్నాథ్ రెడ్డిల సమక్షంలో శెట్టి వానత్తంపల్లికి చెందిన సుమారు 60 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి చేరాయి. వైసీపీ నుంచి టిడిపిలోకి చేరే కార్యకర్తలకు స్వాగతం పలికి తెలుగుదేశంపార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వైసీపీ నుంచి టిడిపిలోకి చేరిన కార్యకర్తలుమాట్లాడుతూ వైసీపీని గెలిపించి తప్పు చేశామని వైసీపీ పాలనలో ఉపాధి లేక, అన్ని విధాల నష్టపోయామని వారు వాపోయారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించి 2019లో చేసిన తప్పును సరి చేసుకుంటామని వారు ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు తెలిపారు. ఈ సందర్భంగా అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ..... అన్ని వర్గాల సంక్షేమం చంద్రబాబు తోనే సాధ్యమని సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళుగా చంద్రబాబు పాలన సాగిస్తారన్నారు. దగ్గుమళ్ళ ప్రసాద్ రావు మాట్లాడుతూ నియోజకవర్గానికి పరిశ్రమలు తీసుకొచ్చి. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పనకు కృషి చేసి పార్లమెంట్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయిస్తానని ప్రజలు ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంటానని దగ్గుమళ్ళ ప్రసాద్ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి కుమారుడు రాదే ఎమ్మెల్యే అభ్యర్థి కుమారుడు రాహుల్ టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు రాజశేఖర్ నాయుడు గుండయ్య హేమద్రి యాదవ్ నిరంజన్ రెడ్డి సూరి రెడ్డి రవీందర్ రెడ్డి మాధవరెడ్డి బుల్లెట్ బాబు సిద్దయ్య శెట్టి కుమార్ మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.



# వైకాపా కుంభకోణాలను వదిలే ప్రసక్తే లేదు : ఎన్డీఏ నాయకులు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా వైసిపి పాలనలో జరిగిన అవినీతి కుంభకోణాలను వదిలే ప్రసక్తే లేదని, ఈ దోపిడీ అక్రమాల కుంభకోణాలలోని బాధితులకు న్యాయం జరిగే కోణంలో తాము అండగా నిలుస్తామని దోచేసిన అంకెలు, సంఖ్యల లెక్కలు తేలుస్తామని బిజెపి భాను ప్రకాష్ రెడ్డి, టిడిపి నరసింహ యాదవ్, జనసేన నేత డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ ఉమ్మడి పార్టీల నేతలు స్పష్టం చేశారు. మంగళవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. తిరుపతిలో మాస్టర్ ప్లాన్ రోడ్ల వ్యవహారంలో టిడిఆర్ బాండ్ల ద్వారా కోట్లకు కోట్లు వెనకేసుకున్నారన్నారు. ఈ విషయంపై బహిరంగ చర్చకు వైకాపా సిద్దమా అని తిరుపతి నేతలకు సవాల్ విసిరారు. టి డి ఆర్ బాండ్లు అధికార పార్టీ బాండ్ల లేక అభినయ రెడ్డి బాండ్ల అని ప్రశ్నించారు. వైసిపి తాటాకు చప్పుళ్లకు తాము భయపడమన్నారు. తిరుపతిలో మాస్టర్ ప్లాన్ రోడ్లలో స్థలం కోల్పోయిన వైసిపి సానుభూతి పరులైన 342 మందికి టిడిఆర్ బాండ్ లు ఇచ్చి దాదాపు 1500 మందికి మొండి చెయ్యి చూపించారని ఆరోపించారు. వైసిపి చేత బాధించబడిన బాధితులకు ఎన్డీఏ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఇందులో వైసీపీ సానుభూతిపరులైన రాముకి 60 కోట్ల రూపాయలు టిడిఆర్ బండ్లు, అలాగే ధర్మారెడ్డి సమీపందుకి 50 కోట్లు టిడిఆర్ బండ్లు ఇచ్చారన్నారు. టిడిఆర్ బండ్లు కుంభకోణంపై గవర్నర్ కు ఫిర్యాదు చేశామన్నారు. రాష్ట్రంలో ఇసుక లిక్కర్ మైన్ అన్నిటిల్లో వైసిపి కుంభకోణానికి పాల్పడ్డారని, వీళ్ళ ఆకలి చల్లారక భూమి దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు. ఇతర దేశాలలో ఉన్న వారి భూములు కూడా కబ్జా చేసి రాయబారంతో మద్దిస్తం కుదుర్చుకొని వాటాలు వేసి పంచుకుంటున్నారని విమర్శించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చంద్రబాబుతో టిడిఆర్ కుంభకోణం పై సమగ్ర దర్యాప్తు చేసి బాధితులకు అండగా నిలుస్తూ అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రానున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, ఎంపీ అభ్యర్థి వరప్రసాద్ లను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు వరప్రసాద్, టిడిపి నాయకులు చెంగయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎన్డీఏ కూటమి పార్టీల నేతలు

## శ్రీ శక్తి పీఠంలో శ్రీ లలితా పరమేశ్వరీ అమ్మవారికి అభిషేకం



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** మండలంలో రాయల చెరువు దగ్గర ఉన్న శ్రీ శక్తి పీఠంలో శ్రీ వసంత నవరాత్రుల ఉత్సవాలు భాగంగా ఎనిమిదవ రోజు శ్రీలలిత పరమేశ్వరి అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. శ్రీ కుర్తాళం పీఠాధిపతులు శ్రీ సిద్దేశ్వర నంద భారతి స్వామి ఆశీస్సులతో మంత్ర పరమేశ్వరి శ్రీ శక్తి పీఠాధిస్వరి శ్రీ మాతాజీ రమ్యానంద భారతి స్వామి వారి ఆధ్వర్యంలో శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు హెూమాలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం శ్రీ లలితా పరమేశ్వరి అమ్మవారికి కుంకుమార్చన హెూమాలు ప్రత్యేకంగా జరిగాయి. శ్రీ శక్తి పీఠం ప్రధాన దేవత శ్రీ మరకత శక్తి కాళీ దేనికి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాస రాజశ్యామల అష్టమి సందర్భంగా శ్రీ రాజ శ్యామల దేవికి పంచామృత అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ శక్తి పీఠానికి వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులకు మాతాజీ దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## 3వ రోజు అగ్నిమాపక వారోత్సవాలు



**కోట, మేజర్ న్యూస్:** మండలంలోని అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మూడవరోజు మంగళవారం విద్యానగర్ లోని సాయి అపార్ట్మెంట్లో అగ్ని ప్రమాదాల మీద అవగాహన నిర్వహించారు. అపార్ట్మెంట్లో ఫైర్ జరిగినప్పుడు మంటలను ఏ విధంగా అదుపు చేయాలి అనేదానిపై అవగాహన కల్పించారు. డెమో ద్వారా గ్యాస్ వల్ల సంభవించే ప్రమాదాలు గురించి వాటిని ఏ విధంగా ఆర్పాలి అనే దాని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి హరీష్, సిద్ధిక్, శ్రీనివాసులు, నరసింహ, నాగరాజు, శ్రీహరి, శ్రీనివాసులు, సునీల్, నాగేంద్ర పాల్గొన్నారు.

## జేసీపార్టీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉమాదేవి


బిఫారం అందుకుంటున్న ఉమాదేవి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జనతా కాంగ్రెస్ పార్టీ నుంచి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా, తిరుపతి పార్లమెంటు అభ్యర్థిగా మల్లంపల్లి ఉమాదేవిని బరిలో నిలుపుతున్నామని ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్ ఇంచార్జి సర్వేందర్ ప్రకటించారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు విలేకరుల సమావే శంలో ఉమాదేవికి బి ఫారంను అందించారు. ఈ సందర్భంగా సర్వేందర్ మాట్లాడుతూ కొత్త వ్యక్తులు రాజకీయాల్లోకి రావడం వలన అవినీతి అరికట్టే అవకాశాలు ఉంటాయన్నారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గం ప్రజలు ఉమాదేవి అభ్యర్థిత్వాన్ని బలపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఏ.మోహన రూపా, చెంగల్రాయులు, జయశంకర్, శివ, గోపీచంద్, వంశి పాల్గొన్నారు.

## టీడీపీ నుండి వైసీపీలోకి చేరికలు

### - ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని ఇంద్రపల్లి, సూరావారిపల్లి గ్రామాలకు చెందిన టీడీపీ కార్యకర్తలకు రష్ అధినేత, ఎమ్మెల్సీ డాక్టర్ సిపాయి సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో వైయస్సార్ పార్టీలో చేరారు, వారికి ఎమ్మెల్సీ వైసిపి కండువా వేసి సాధరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు, అదేవిధంగా నియోజకవర్గంలో మదన్న చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారని, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నను, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే గా మదన్నను భారీ మెజారిటీతో గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఈ సందర్భంగా ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు.


వైసీపీలో చేరుతున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు

## థామస్‌కు భద్రత కల్పించాలి : టీడీపీ


పోలీస్ స్టేషన్లో వినతి పత్రం ఇస్తున్న తెలుగు తమ్ముళ్లు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్.వి.యం.థామస్ కుప్రాణహాని ఉందని అతనికి వెంటనే భద్రత కల్పించాలని టీడీపీ మండల నాయకులు పోలీస్ స్టేషన్లో మంగళవారం వినతిపత్రం ఇచ్చారు .అనంతరం టీడీపీ మాజీ మండల అధ్యక్షులు మాజీ ఎంపిటిసి మోహన్ మురళి మాట్లాడుతూ గతంలో వైసిపి నాయకులు థామస్ పైన కోర్టులో కేసు వేయడం, నారాయణస్వామి తామస్ నువ్వు ఎట్లా తిరగతావు అని బెదిరించడం ఇప్పుడు లారీలతో అటాక్ చేయడం ఎంతవరకు సమంజసం అని, ప్రజాస్వామ్యంలో బలాబలాలు తేల్చుకోవాలి తప్ప ఇలాంటి నీచమైన పనులు చేయడం ఎంతవరకు సబబు అని మోహన్ మురళి డిమాండ్ చేశారు .ఎమ్మెల్యే అభ్యర్థి థామస్ కువెంటనే భద్రత కల్పించాలని టిడిపి నాయకులు వెదురుకుప్పం పోలీస్ స్టేషన్ లో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వెదురుకుప్పం టిడిపి మాజీ మండల అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ మోహన్ మురళి, క్లస్టర్ ఇంచార్జి చంగల్రాయిరెడ్డి, మండల బిజెపి మాజీ మండల అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, టిఎన్టిసి ఉపాధ్యక్షులు పోటుగారి గంగయ్య, నియోజకవర్గం ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బి.ఎం రవి, నియోజకవర్గం వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు కుమార్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు వరప్రసాద్, మండల కార్యదర్శి మురుగయ్య, నాయకులు చిన్నబ్బా, చంద్రశేఖర్, రాజగోపాల్,లోకేష్ రెడ్డి, దయానందం,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో మీ ఆశీర్వాదం కావాలి : నెలవల

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు ద్వారా ప్రజల ఆశీర్వాదం కావాలని సూళ్లూరుపేట నియోజకవర్గ ఉమ్మడి శాసనసభ అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ అన్నారు. మండలంలోని బంగా రమ్మ పేట పంచాయతీ పరిధిలో రోశనూరు మోదుగుల పాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి శాసనసభ అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరసా వెంకట రత్నం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేయు చున్న నెలవల విజయ్ శ్రీని అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ ఐదేళ్ల పాలనలో ఎలాంటి అభివృద్ధి అనేది జరగలేదని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సంచికిష్టయ్య, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగినేని కిష్టయ్య, ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కందమూడి శివకుమార్, సీనియర్ నాయకులు పేరం రమేష్ నాయుడు, సత్యం రాజు, వెంకట సుబ్బయ్య, పునబాక పోలయ్య, నూతల పాటి ప్రసాద్ నాయుడు, సిద్దలయ్య నాయుడు, హరినాయుడు, వేలూరి రమణయ్య, మస్తాన్ రెడ్డి, మునీంద్ర, ముసలిపేటి బాలాజీ, తాళ్ల యుగంధర్, రాపూరు పరుశురాం, గంగా బత్తిన రామకృష్ణయ్య, మారబత్తిన గురవయ్య , తదితరులు పాల్గొన్నారు.



## కూటమి బూటకపు హామీలు ప్రజలు నమ్మరు : నీలం బాలాజీ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** తిరుపతి ఉమ్మడి కూటమి అభ్యర్థి అరణి శ్రీనివాసులు తిరుపతి ప్రజలకు బూటకపు హామీలు ఇస్తున్నారని, ప్రజలు ఆ హామీలను నమ్మే ప్రసక్తి లేదని నూతనంగా రాష్ట్ర వైసీపీ అధికార ప్రతినిధిగా నియమితులైన నీలం బాలాజీ స్పష్టం చేశారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తిరుపతిలో స్థానికంగా ఉన్నవారికే సీట్లు ఇవ్వాలని భీష్మించుకున్న వారందరూ పవన్ మధ్యవర్తిత్వంతో ఒకటి తిరుపతి ప్రజలకు అబద్ధాలను వల్లిస్తున్నారని ఆరోపించారు. భూమన కరుణాకర్ రెడ్డి ఎన్నికల నియమావళి ప్రకటించక ముందే టిటిడి ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు, కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు పెంపు నిర్ణయాలను తీసుకొని అమలు చేశారన్నారు. తిరుపతిని ఎంతో దూరదృష్టితో అభివృద్ధి చేస్తున్న భూమన అభినయ రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేస్తూ తమ ఉనికిని చాటుకోవడానికి టిడిపి, జనసేన, బిజెపి పార్టీలు చూస్తున్నాయన్నారు. ఎన్నో ఏళ్లుగా ట్రాఫిక్ సమస్యతో కొట్టుమిట్టాడుతున్న తిరుపతి ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగించే మాస్టర్ ప్లాన్ రోడ్లను నిర్మించి అందుబాటులోకి తీసుకురావడం అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. భూమన కరుణాకర్ రెడ్డిపై ఉద్దేశపూర్వకంగానే ఆరోపణలు చేస్తూ ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేశారన్నారు. సంక్షేమం, అభివృద్ధిని అందించిన వారికి ఎప్పుడు ప్రజలు అండగా నిలబడతారని, రాబోయే ఎన్నికల్లో తిరుపతి వైసీపీ అభ్యర్థి భూమన అభినయ రెడ్డి అఖండ మెజారిటీతో గెలుపొందుతారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కార్పొరేటర్లు మునిరామిరెడ్డి, వెంకట్ రెడ్డి, నాయకులు సురేష్ రాయల్, దొరై రాజ్, మునిశేఖర్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వైకాపా అధికార ప్రతినిధి నీలం బాలాజీ

# వైసీపీని వీడి టీడీపీలో చేరిన 30 కుటుంబాలు


టీడీపీలోకి స్వాగతిస్తున్న చిత్తూరు నియోజకవర్గ ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్ మోహన్

**చిత్తూరుఅర్బన్, మేజర్‌న్యూస్:** వైసిపి నుంచి టీడీపీలోకి వలసల వెల్లువ కొనసాగుతోంది. మంగళవారం చిత్తూరు నగరం లోని 11వ డివిజన్ పరిదిలో చెన్నంగుడిపల్లి, చేరువుముందరవూరు పరిసర ప్రాంతాల కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలోకి 30 కుటుంబాలు చేరాయి. వారిని చిత్తూరు నియోజక వర్గం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ డివిజన్ అధ్యక్షుడు నాగరాజు నాయుడు, శ్రీనివాసులు నాయుడు, చందు, కార్పొరేటర్ జయలక్ష్మిల ఆధ్వర్యంలో పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీ నియంతృత్వ పోకడలు నచ్చక, తెలుగుదేశం పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. టీడీపీలో చేరిన వాళ్ళు చిట్టిబాబు, గోపి, బంగారు, ఏకాంబరం, రమేష్, నేతాజీ, బుజమ్మ, గుర్రప్ప, సురేంద్ర, సుధాకర్ ఉన్నారు.

# ఘనంగా ఆంజనేయ స్వామికి అంబళం పూజ



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని దుర్గసముద్రం గ్రామపంచాయతీ గాండ్లపల్లి లో వెలసిన ఆజనేయస్వామి దేవస్థానం నందు గత నలబై రోజులు గా ఆంజనేయ మాల ధరించి మండలదీక్షను పూనారు.ఈ మండల దీక్షలో ఖఠోర నియమాలతో నడుచుకొని, శ్రీరామనవమికి ముందురోజు స్వామి వారికి అంబళం పూజనిర్వహించి, ఇరుముడి దాల్చి, శ్రీరామ నవమి రోజున శ్రీగండి వీరాంజనేయ స్వామి దర్శనం చేసుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఇదే క్రమంలో గురుస్వామి హరినాథ్ ఆద్వర్యం లో మండల ధీక్షనిర్వహించి ,ఘనం గా పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం హరినాథ్ సరస్వతమ్మ, సుబ్రమణ్యం, కళావతమ్మల ఆద్వర్యంలో జరిగింది.

# నవరత్నాల సృష్టికర్త జగనన్నే



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని గడ్డం వారి పల్లిలో వై.కా.పా ఆద్వర్యంలో ఇంటింటి ప్రచారం ప్రారంబించారు. ఈ సందర్బంగా యువనాయకుడు మిద్దింటి కిషోర్ మాట్లాడుతూ మన జగనన్న పాలనలో నవరత్నాలను శృష్టించి, సంక్షేమ ఫలాలు ఎప్పుడు రాలేదని, మన కుటుంబానికి మంచి జరిగి ఉంటేనే మనం జగనన్నకు అండగా నిలబడుదాం అని , రైతుభరోసా, అమ్మఒడి,చేయూత,విద్యాదీవెన వంటి పథకాలు, అలాగే అవ్వతాతలకు పించను ప్రతి నెలా ఇంటివద్దకే వాలంటీర్లు తెచ్చి ఇస్తున్నారని ఆయన అన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలలో రెండు ఓట్లను ఫ్యాను గుర్తుపై వేసి అసెంబ్లీ అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, పార్లమెంట్ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డిని అఖండమెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో రెడ్డెప్ప రెడ్డి, రెడ్డెప్ప, సుబ్బారెడ్డి, శ్రీనివాసులు, సర్పంచులు ,యం.పి.టి.సిలు మాజీ యం.పి.టి.సిలు, మాజీ సర్పంచ్ లు, బి.సి సెల్ కన్వీనర్లు, మార్కెట్ కమిటి మెంబర్, వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల వాసుల కష్టాలు తీర్చిన భూమన కుటుంబం


సమావేశంలో మాట్లాడుతున్న తిరుమల వైసీపీ నాయకులు శ్రీనివాసులు యాదవ్, చిన్నముని

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుమల కొండపై యాత్రికులను నమ్ముకుని వ్యాపారమే జీవనంగా బతుకుతున్న తిరుమల వాసులు కష్టాలను తీర్చి ఆదరించిన ఘనత భూమన కుటుంబానిదని తిరుమల వైసిపి ఆధ్యక్ష కార్యదర్శులు చిన్నముని, శ్రీనివవాస యాదవ్ తెలిపారు. మంగళవారం రాశులలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గతంలో షాపులపై దాడులతో వేధింపులక పాటు అనేక సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు తిరుమల వాసులు ఎదుర్కోవడం జరిగిందన్నారు. గత 20 ఏళ్లుగా అనేక మంది నాయకులకు తమ సమస్యలను ఏకరవు పెట్టినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. దీంతో తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తిరుపతిలోని ఏడీ బిల్డింగ్ వద్ద నిరసనలు చేపట్టడం జరిగిందన్నారు. తమ బాధలను గుర్తించిన అప్పటి ప్రతిపక్ష నేత భూమన కరుణాకరరెడ్డి తమ పార్టీ అధికారంలోకి వస్తే తిరుమల వాసులను సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం రావడంతో తమకు హామీ ఇచ్చిన హామీ మేరకు తమ షాపుల పేర్లు మార్పు చేయడం, హాకర్స్ లైసెన్సు ఇప్పించారన్నారు. తిరుమల నివాసులైన 800 మంది కుటుంబాలను ఆదరించారన్నారు. తిరుమల వాసుల పట్ల టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి చూపిన చొరవ మరువలేనిదన్నారు. రానున్న ఎన్నికల్లో నిత్య కృషీవలుడు. అభివృద్దే లక్ష్యంగా, ప్రజా సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న భూన అభినయరెడ్డికి యావత్ తిరుమల వాసులు అండగా నిలిచి అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని భూమన కుటుంబ రుణం తీర్చుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తిరుమల వైఎస్ఆర్సిపి నేతలు ఎన్వీ సురేష్ రాయల్, జగదీష్, మురళి, కోలా సురేష్, కిరణ్, పవన్ పాల్గొన్నారు.

# తిరుపతిలో జోరుగా జనసేన ప్రచారం

## ఆరణికి గజమాలతో ఆహ్వానం స్వాగతం



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** జనసేన అదినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను కొనసాగలంటే గాజుగ్లాస్ గుర్తుపై ఓటు వేయాలని ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ప్రచారంలో భాగంగా 17వ వార్డుల్లో మంగళవారం రాత్రి జోరుగా జనసేన ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి జనసేన ఉమ్మడి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, జనసేన జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, టీడీపీ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అరణి శ్రీనివాసులుకు జనసేన క్లస్టర్ ఇంచార్జి రాజేష్ యాదవ్, వార్డ్ అధ్యక్షులు మనోజ్, షరీఫ్, టీడీపీ క్లస్టర్ ఇంచార్జి బిజీకే యాదవ్, ఆనంద్ బాబు యాదవ్, రమేష్ యాదవ్ గజమాలతో ఘనంగా ఆహ్వానం పలికారు. తిరుపతిలో దోచుకునే దాచుకునే నాయకులను చూసాం, భావి తరాల భవిష్యత్తు కోసం రాబోవు ఎన్నికల్లో మన గాజు గ్లాసు గుర్తు పై ఓటు వేసి పవన్ కళ్యాణ్ ఆశయం కోసం అరణి శ్రీనివాసులును గెలిపించాలని కోరారు. పవన్ కళ్యాణ్ నియమించిన తిరుపతి జనసేన టీడీపీ బీజేపీ ఉమ్మడి అభ్యర్థి అరణి శ్రీనివాసులు అత్యంత మెజారిటీతో గెలిపించి జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి కానుకగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మనకు అండగా నిలిచి ముందుకు తీసుకెళ్లే నాయకుడు జనసైనికుడు పవన్ కళ్యాణ్ అని తెలిపారు. రాబోవు ఎన్నికల్లో డబ్బుకోసం కాదు మన భావితరాల భవిష్యత్ కోసం మనం యుద్ధం చేయాలన్నారు పవన్ కళ్యాణ్ లాంటి గొప్ప నాయకుడిని గెలిపించి సీఎం చేద్దాం అంటూ ప్రజలను ప్రభావితం చేయాలి అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ కిరణ్ రాయల్, నగర అధ్యక్షులు రాజారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సుభాషిణి, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన, జిల్లా కార్యదర్శి ఆనంద్ జనసేన టీడీపీ బీజేపీ నాయకులు జనసైనికులు వీరమహిళలు పాల్గొన్నారు.

# చిన్నగొట్టిగల్లులో టీడీపీ నుంచి వైకాపాలోకి వలసలు

## - సాదరంగా స్వాగతించిన తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



**చంద్రగిరి , మేజర్ న్యూస్:** చిన్నగొట్టిగల్లు మండలంలో టీడీపీనుంచి వైసిపిలోకి వలసలు వెల్లువెత్తాయి. మంగళవారం తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో కోటబై లు గ్రామ పంచాయతీ పరిధిలోని గుల్లవాండ్ల పల్లి చెందిన మాజీ సర్పంచ్ పి.వి.రమణ, మాజీ ఎంపీటీసీ బాబా సాహెబ్ వైసిపి కండువాలు కప్పుకున్నారు. అలాగే సాయిబుల పల్లిలో ఏకంగా 23 ముస్లిం కుటుంబాలు వైసిపిలో చేరడంతో మరింత బలం చేకూరింది. చెన్నారెడ్డివారి పల్లికి చెందిన 6 కుటుంబాలు పార్టీలో చేరారు. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందజేసిన పార్టీని ఆధరిస్తారనేందుకు ప్రతిపక్ష పార్టీ టీడీపీ నేతలు స్వచ్ఛందంగా వైసీపీలో చేరుతున్న పరిమాణాలు నిదర్శనమని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు మరింత అభివృద్ధిని, సంక్షేమాన్ని కోరుకుంటున్నారని తెలియజేశారు. చంద్రగిరి ప్రజలకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నిస్వార్థంగా సేవా చేశారని తెలిపారు. ఎమ్మెల్యే గా నా పట్ల ఎంతో నమ్మకంతో ప్రజలు తనను ఎన్నుకున్నారని, వారి రుణం తీర్చుకోలేనిదని నిరంతరంగా చెప్పే వారన్నారు. ఆయన రాజకీయ జీవితాన్ని, సేవా గుణాన్ని దగ్గరగా చూశానని తెలిపారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ. నమ్మిన ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మనసా, వాచా, కర్మణా మంచి చేసేందుకు సంకల్పిస్తానని హామీ ఇచ్చారు. గుల్లవాండ్ల పల్లి నుంచి రాజన్న సాయిబ్ పీర్, యాసిన్, నజురుల్లా చేరగా, సాయిబుల పల్లి నుంచి మాబు సాహెబ్, హుస్సేన్, సలాం సాహెబ్, సాహెబ్ పీర్, హుస్సేన్ ఖాన్, హుస్సేన్, కాసిం సాహెబ్, బావాజీ, వల్లి, సుభాన్ సాబ్, హబీబ్, యాసిన్, అల్లాబక్ష, ఖాసిం, అహ్మదుల్లా, ఖాసింసాబ్, నసీబ్ అక్బర్ ఖాన్, అహ్మద్ షరీఫ్, అబ్బాస్ వల్లి, ముస్తఫా, షఫీ తదితరులు ఉన్నారు. చెన్నారెడ్డి వారి పల్లి నుంచి రెడ్డప్ప, నాగభూషణం, మోహన్, రమణ, రెడ్డమ్మ తదితరులు వైసిపి కండువాలు కప్పుకున్న వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ యండవల్లి శ్రీనివాసులు రెడ్డి, ఎంపీపీ యుగంధర్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా కో- ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ సహదేవ్ రెడ్డి, మండల కన్వీనర్ కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుని ముఖ్యమంత్రి చేద్దాం : టీడీపీ నేత బొజ్జల

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని 15,16 వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి రాష్ట్రంలో ప్రజలందరూ ఒక స్థిర నిర్ణయంతో ఉన్నారు. వైకాపాని ఇంటికి పంపించాలి. తెలుదేశం పార్టీ, జనసేన పార్టీ, బీజేపీని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారు. గత ఐదేళ్లుగా ఇబ్బందుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్న భావన ప్రజల్లో ఉంది. వైసిపి నాయకుల బెదిరింపులకు వలంటీర్లు భయపడి రాజీనామాలు చేయొద్దు. ప్రజలకు సేవచేసే వలంటీర్లును ఎట్టి పరిస్థితుల్లోనూ తొలగించం. వాలంటీర్లు యధావిధిగా చంద్రబాబు కొనసాగిస్తారు. వారికి రెట్టింపు జీతాలు పెంచుతామని హామీ ఇచ్చారు, మీకు ఏ సమస్య వచ్చినా, కష్టం వచ్చినా నేను అండగా ఉంటా. ఎన్డీఏ కూటమి నుంచి తెలుగుదేశం పార్టీ తరపున శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నన్ను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించండని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ కంట రమేష్, దసరాదచారి, కాసారం రమేష్,పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్, క్లస్టర్ కంటా రమేష్, షఫీ, మాజీ కౌన్సిలర్ బషీర్, జిలాని, మస్తాన్, చాన్ బాషా, బిజిబ్, మీర్జా, కరీం, సిద్దులయ్య, జనసేన కొట్టె సాయి, మహేష్, కుమార్, బీజేపీ అమర్నాద్, ఢిల్లీప్ కుమార్, శైలజ, సుకుమార్, వెంకటేష్, గోపాల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిత్తూరు ప్రజలు ఆరణి నమ్మలేదు : వైసిపి యువజన విభాగం సూటి ప్రశ్న



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** చిత్తూరు ఎమ్మెల్యేగా అరణి శ్రీనివాసులను ప్రజలు ఏనాడు ఆదరించలేదని, అటువంటి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి నేడు తన ఉనికిని చాటుకోవడానికి పార్టీలు మారి తిరుపతికి వస్తే తిరుపతి ప్రజలు ఎలా నమ్ముతారఅని వైసిపి జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఆరే అజయ్ కుమార్ ప్రశ్నించారు. మంగళవారం ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తిరుపతికి ఏమి చేశారని ఆరణి శ్రీనివాసులను టిడిపి, జనసేన, బిజెపిల నాయకులు వీధులన్నీ తిప్పుతున్నారని, ఆ వీధులను అభివృద్ధి చేసిన భూమన అభినయ రెడ్డికి ప్రజలు మద్దతుగా నిలుస్తారని స్పష్టం చేశారు. కరోనా సమయంలో కూటమి పార్టీలకు సంబంధించిన నాయకులు తిరుపతి ప్రజలను ఆదుకున్నారా అని ప్రశ్నించారు. కరోనా సమయంలో భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ సౌజన్యంతో తిరుపతి ప్రజలకు అండగా నిలిచి, ఆకలి తీర్చారని గుర్తు చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పసుపులేటి సురేష్, శ్రీధర్ రాయ్, సురేష్ రాయల్ పాల్గొన్నారు.

# గాయపడిన వ్యక్తి మృతి

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని పెన్నేపల్లి గ్రామం నందు ఎం.ఏస్ అగర్వాల్ ఐరన్ కంపెనీలో కూలి పని చేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన పరమేష్ కుమార్ గత మూడు రోజులు అగ్ని ప్రమాదానికి బలయ్యాడు. అగ్ని ప్రమాదానికి బలైన పరమేష్ కుమార్ ను స్థానిక కంపెనీ యాజమాన్యం చికిత్స నిమిత్తం తిరుపతి రుయా హాస్పిటల్ కి తరలించారు. చికిత్స పొందుకుంటూ మంగళవారం ఉదయం తుది శ్వాస విడిచాడు. దీంతో స్థానిక ఎస్సై కే శ్రీకాంత్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోండి : కమిషనర్

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్‌న్యూస్:** నగర పాలక సంస్థల పరిధిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీకేష్ బి లత్కర్ నగర పాలక అధికారులను ఆదేశించారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యలు తీసుకోవాల్సిన చర్యలపై కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారు మంగళవారం వీడియో సమావేశం ద్వారా నగరపాలక అధికారులతో సమీక్ష నిర్వహించారు. నగరంలో నీటి సరఫరాపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఎక్కడా నీటి సమస్యలు తలెత్త రాదని, మరమ్మత్తులు, ఇతర పనులను వేగంగా చేపట్టాలన్నారు. వేడి గాలులపై ప్రజలకు అవగాహన కల్పించాలని, అవసరమైన ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో కమిషనర్ డా. జె అరుణ, ఎంఈ గోమతి, డీఈలు, ఏఈలు, అమినిటీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# 18వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ

**- అభ్యర్థితో కలిపి ఐదుగురుకి మాత్రమే అనుమతి**
**- కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్**



**తిరుపతి మేజర్ న్యూస్:** ఎన్నికల షెడ్యూల్ ప్రకారం ఈనెల 18వ తేదీన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభం అవుతుందని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 18 న ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని, ఆరోజు నుంచీ నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందన్నారు. నామినేషన్ల దాఖలకు చివరి తేదీ 25వ తేదీ అని, 26న నామినేషన్లను పరిశీలించడం జరుగుతుందని, నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ 29వ తేదీ అని, మే 13వ తేదీ పోలింగ్ జరుగుతుందని, జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందని తెలిపారు. నామినేషన్ల స్వీకరణలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించాల్సిన నిబంధనలను వివరిస్తూ అభ్యర్థులు నామినేషన్ల దాఖలకు 13 రకాల డాక్యుమెంట్లను తీసుకురావాలని, అన్ని రకాల డాక్యుమెంట్లు సక్రమంగా ఉంటే నామినేషన్లను అనుమతించడం జరుగుతుందన్నారు. పార్లమెంటరీ నియోజకవర్గం కోసం ఫారం-2ఏ, అసెంబ్లీ నియోజకవర్గం కోసం ఫారం-2బి సమర్పించాలని, నోటిఫైడ్ తేదీలలో ఉదయం 11.00 నుండి మధ్యాహ్నం 3.00 వరకు నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందన్నారు. పబ్లిక్ సెలవు దినాలలో నామినేషన్ స్వీకరించబడదన్నారు. అభ్యర్థులు గరిష్టంగా 4 సెట్ల నామినేషన్ దాఖలు చేయవచ్చన్నారు. 2 కంటే ఎక్కువ నియోజకవర్గాల నుండి అభ్యర్థులు నామినేషన్లను ఫైల్ చేయడం కుదరదని స్పష్టం చేశారు. నామినేషన్ల దాఖలు సమయంలో 100 మీటర్ల పరిధిలో గరిష్టంగా 3 వాహనాలు అనుమతించబడతాయని, 5 మంది వ్యక్తులు (అభ్యర్థితో సహా) ఆర్ఓ ఆఫీస్‌లోకి ప్రవేశించవచ్చన్నారు. నామినేషన్ల స్వీకరణకు సంబంధించి ఒక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అభ్యర్థి నామినేషన్ వేసిన దగ్గర నుంచీ, ఖర్చు అతని ఖాతాలో లెక్కించడం జరుగుతుందని చెప్పారు. పత్రికల్లో వచ్చే ప్రకటనలు, పెయిడ్ న్యూస్ వార్తలను అభ్యర్థి ఖాతాలో లెక్కించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

## రాజకీయ పార్టీల ప్రచారానికి అనుమతులు తప్పనిసరి

**- జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** ఎన్నికల ప్రచారానికి సంబంధించి అనుమతులు తప్పనిసరని, నామినేషన్ దాఖలు చేసే సమయం నుంచి వచ్చే ఖర్చులు అభ్యర్థుల ఖాతాలోకి రావడం జరుగుతుందని, నిఘా బృందాలు మరింత క్షుణ్ణంగా పరిశీలించటం జరుగుతుందని జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు అన్నారు. మంగళవారం ఉదయం జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో చిత్తూరు జిల్లా రాజకీయ పార్టీల ప్రతినిధుల స్టాండింగ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఏడు నియోజకవర్గాలలో ఎన్నికలు అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని అన్నారు. పోలింగ్ ఏజెంట్లకు సంబంధించి నేర చరిత్ర లేని వారిని గుర్తించి వారినినియమించుకోవాలన్నారు. ఎన్నికల ప్రచారానికి సంబంధించి అనుమతులు తప్పనిసరి అన్నారు.అభ్యర్థి నామినేషన్ రుసుము నుంచి మినహాయింపు కోసం తప్పనిసరిగా కుల ధ్రువీకరణ పత్రం ఉండాలని అన్నారు. అదే విధంగా నోడ్యూస్ సర్టిఫికేట్, బ్యాంకు ఖాతా పుస్తకం 10 పాస్పోర్ట్ ఫోటోలు సెక్యూరిటీ డిపాజిట్ సొమ్ము నేరుగా చెల్లించేలాచూసుకోవాలన్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు సంబంధించి ఈ నెల 3న జరగనున్న సమావేశం అనంతరం ఇవ్వాలని భావించడం జరిగిందని, ఈనెల 5వ తేదీన పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బంది 12డి ధ్రువీకరణ పొందిన వారు వారికి ఓటు ఉన్న నియోజకవర్గానికి వెళ్లి పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలన్నారు. 85 సంవత్సరాలు నిండిన వారు దివ్యాంగులు ఇంటి వద్ద నుంచి ఓటు వేసేందుకు వారి పరిస్థితిని చేతుల స్థాయిలో బి ఎల్ ఓ లు పరిశీలించి వారి నిర్ణయం మేరకు వారి వద్ద నుంచి అంగీకార పత్రం పొందడం కార్యక్రమం జరుగుతోందని అన్నారు. జనవరి 22న ఓటర్ల జాబితా ప్రకటించడం జరిగిందని అప్పటి నుంచి ఉన్న ఓటర్లు కు సంబంధించి సప్లమెంటరీ విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరి గా తాము ఉంటున్న ప్రాంతంలో వారు ఓటరుగా నమోదు అయి ఉంటే ఆ పత్రాలు లేదా ఇతర ప్రాంతాల్లో ఉంటే దానికి సంబంధించిన వివరాలు సమర్పించాల్సి ఉంటుందన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పుల్లయ్య, బీఎస్పీ నుంచి లోకనాథం, సిపిఎం నుంచి గంగరాజు, టిడిపి నుంచి సురేంద్ర కుమార్, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, వైయస్సార్సీపి నుంచి ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు

## కూటమి అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా పనిచేయాలి

**- ఎన్నికల సన్నాహక సమావేశంలో నాయకులకు దిశా నిర్దేశం**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం బిజెపి బలపరిచిన తిరుపతి జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, ఎంపీ అభ్యర్థి వరప్రసాదరావు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని తెలుగుదేశం బిజెపి జనసేన నాయకులకు పిలుపునిచ్చారు. మంగళవారం ఓ ప్రైవేట్ హోటల్లో జనసేన టిడిపి బిజెపి నాయకుల ఎన్నికల సన్నహాక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ అబ్జర్వర్ పేరాల శేఖర్ రావు, జనసేన జిల్లా అధ్యక్షులు డా.పసుపులేటి హరిప్రసాద్, టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, బీజేపీ అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి పాల్గొని ఉమ్మడి పార్టీల ముఖ్య నాయకులకు దిశ నిర్దేశం చేశారు. జనసేన బీజేపీ గుర్తులను ప్రజల్లోకి మనం ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. తిరుపతి నియోజకవర్గ పరిధిలోని ప్రజలకు ఎమ్మెల్యే అభ్యర్థి గాజు గ్లాస్ గుర్తు, ఎంపీ అభ్యర్థి గుర్తు కమలం ను ప్రజల్లోకి తీసుకెళ్లేలా కృషి చేయాలని రాష్ట్ర జిల్లా నగర వార్డు బూతు నాయకులను కోరారు. అలాగే సోషల్ మీడియా మధ్యమాల్లో అందరికి తెలిసేలా ప్రతి ఒక్కరు పనిచేయాలి అని ఉమ్మడి నాయకులతో దిశనిర్దేశం చేశారు. ఉమ్మడి పార్టీలు క్షేత్రస్థాయిలో బలంగా ఉన్నాయని, ఎన్నికల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు దిశగా కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. జనసేన బీజేపీ టీడీపీ ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళ్లాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థిలను గెలిపించి తెలుగుదేశం బిజెపి జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్, మోడీలకు బహుమానంగా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఊక విజయ్ కుమార్, బీజేపీ నాయకులు సామంచి శ్రీనివాస్, జనసేన జిల్లా గౌరవ అధ్యక్షులు కృష్ణయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన, రాయలసీమ మహిళా కోఆర్డినేటర్ ఆకుల వనజ, జిల్లా కార్యదర్శి ఆనంద్, సీనియర్ నాయకురాలు జయంతమ్మ ఉమ్మడి జనసేన టీడీపీ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



ఎన్నికల సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న ఉమ్మడి పార్టీల నేతలు

## టీడీపీ గెలిస్తే గూడూరును నెల్లూరులో కలిపేస్తాం

**- మాజీ ఎమ్మెల్యే సునీల్**



**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గూడూరును యథాతథంగా నెల్లూరు జిల్లాలోనే కలిపేస్తామని మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ అన్నారు. మంగళవారం గూడూరు రెండవ పట్టణంలోని కాస్మోపాలిటన్ క్లబ్ ఫంక్షన్ హాలులో అపస్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పట్టణ ప్రైవేటు స్కూల్స్ ఉపాధ్యాయుల ఆత్మీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వస్తే గూడూరును తిరుపతి జిల్లా నుండి వేరుచేసి నెల్లూరులోనే కలిపేస్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు ఉపాధ్యాయులకూ హెల్త్ కార్డుల మంజూరు చేస్తామన్నారు. సీపీఎస్‌పై అసెంబ్లీలో గళం విప్పిన ఒకే ఒక్క ఎమ్మెల్యే నన్నారు. ప్రైవేటు ఉపాధ్యాయులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామన్నారు. ఓడినా గెలిచినా గూడూరులో ఉంటానన్నారు. మీతోనే ఉంటా,అందరికీ అందుబాటులో ఉంటానని స్పష్టం చేశారు. వలస పక్షులను నమ్మొద్దని, ఓడినా, గెలిచినా కనబడరన్నారు. రాష్ట్రం బాగు పడాలన్నా, మన బిడ్డల భవిష్యత్తు బాగుపడాలన్నా టీడీపీని గెలిపించుకోవాలన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తొలి సంతకం డీఎస్సీ నోటిఫికేషన్ పై పెడుతారన్నారు. 20 లక్షల ఉద్యోగాల టీడీపీ ప్రభుత్వం లక్ష్యమన్నారు. 40 ఏళ్లలోపు నిరుద్యోగులకు 3 వేలు నిరుద్యోగ భృతి అందిస్తామన్నారు. ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందిస్తామన్నారు. మహిళలకు బస్సులలో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తామన్నారు. 19 నుండి 50 ఏళ్ల వరకూ ప్రతి మహిళకూ రూ. 1500 నెలనెలాఅందిస్తామన్నారు. ఎంతమంది పిల్లలున్నా అమ్మ ఒడి కింద ఒక్కొక్క విద్యార్థికి 15 వేల రూపాయలు అందిస్తామన్నారు. శాస్వత మంచినీటి వసతి కోసం గూడూరులో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మిస్తాన్నారు.రైతులకు ఏడాదికి రూ. 20 వేలు అందిస్తామన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఈసారి ఎన్నికల్లో టీడీపీ సైకిల్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్వీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కరెస్పాండెంట్ కేఆర్.రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రభుత్వ హయాంలో మద్యం ఏరులై పారుతోందని, మహిళల పుస్తెలు తెగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులపై దాడులు, ప్రశ్నించిన వారిని హత్య చేసి పార్శిల్ ఇళ్లకూ పంపడం, చెత్త పన్ను, ఇంటి పన్నులను మూడు రెట్లు పెంచేయడం గమనిస్తూనే ఉన్నామన్నారు. స్థానికుడు, అనుభవజ్ఞుడైన పాశిం సునీల్ కుమార్ సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. అలాగే ఉపాధ్యాయులు వారి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితుల ఓట్లు వేయించాలని కోరారు. అంతకుముందు వివిధ ప్రయివేటు స్కూల్స్ నిర్వాహకులు ఆజీ ఎమ్మెల్యేని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నంది మండలం బాలకృష్ణమనాయుడు, దశరథరామిరెడ్డి, టీడీపీ నాయకులు బిల్లు చెంచు రామయ్య, ఎండీ. అబ్దుల్ రహీం, చాన్ బాష, మస్తాన్ నాయుడు, నవకోటినాయుడు, చంద్రమోహన్, పవన్ కుమార్, రూపవతి మల్లి, జమీర్, పట్టణ ప్రయివేటు స్కూల్స్ ఉపాధ్యాయులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

# విజయోత్సవాన్ని తలపించిన టిడిపి ప్రచార కార్యక్రమం





**నాయుడుపేట (మేజర్ న్యూస్):**సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నెలవల విజయ్ శ్రీ నాయుడుపేట మున్సిపాలిటీ నందు మంగళవారం నిర్వహించిన ప్రచార కార్యక్రమం విజయోత్సవాన్ని తలపించింది. ప్రచార కార్యక్రమానికి హాజరైన అశేష జనవాహినీ మధ్య తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు మరియు మాజీ మంత్రి పరసా వెంకటరత్నం, నాయుడుపేట లో త్రిమూర్తులు గా స్థానికులు పిలుచుకునే మాజీ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ శిరసన%శీ%బేటీ విజయభాస్కర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు కందల క్రిష్ణారెడ్డి మరియు నాయుడుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ 786 రఫీ ల ఆధ్వర్యంలో వినాయక స్వామి గుడి నుండి అంబేద్కర్ బొమ్మ సెంటర్ వరకు జరుగిన పాదయాత్ర లో అశేష జనవాహిని పాల్గొన్నారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపా ధ్యక్షులు పరసా రత్నం,తిరుపతి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వేనాటి సతీష్ రెడ్డి, మాజీ ఎంపీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మెంబెర్ నెలవల సుబ్రహ్మణ్యం, బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాల్యాద్రి నాయుడు,జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ ఉయ్యాల ప్రవీణ్, మరియు బీజేపీ జనసేన టీడీపీ కార్యకర్తలు, నాయకులు భారీ మొత్తం లో పాల్గొని విజయవంతం చేశారు. ఎన్నికలలో పోటీ చేస్తున్న అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ మరియు నాయకులకు మహిళలు మంగళ హారతులు పడుతూ బాణాసంచాలతో నిర్వహించిన ఈ ప్రచార కార్యక్రమం చూపరులను ఆకట్టుకుంది.

## పోలీసుల వాహన తనిఖీలు



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**మంగళం పరిధిలో తిరుచానూరు సిఐ శ్రీకాంత్ రెడ్డి, ఎస్సై జగన్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వాహన తనిఖీలు చేపట్టారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి అమలులో ఉన్న సందర్భంగా నగదు అక్రమ రవాణా, మద్యం తరలింపు వంటి వాటిని క్షుణంగా పరిశీలిస్తున్నామని సిఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఈ తనిఖీల్లో మంగళం ఔట్ పోస్టు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల్లో
## నవ సోషలిజం పార్టీ అభ్యర్థులు పోటీ



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్...** రాష్ట్రవ్యాప్తంగా 9 నియోజకవర్గాల్లో నవ సోషలిజం పార్టీ తరపున సార్వత్రిక ఎన్నికల్లో అభ్యర్థులుగా నిలబడిన వారికి పార్టీ తరపున బీఫారాలు అందించామని నవ సోషలిజం పార్టీ జాతీయ అధ్యక్షులు పి.ఆనందం తెలిపారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నవ సోషలిజం పార్టీ తరపున అభ్యర్థులను ఎంపిక చేసిన ప్రాంతాలలో ఆయా ప్రాంత ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం, మంచినీటి సరఫరాను, సాగునీటి సరఫరాను అందిస్తామని, పేద ప్రజలకు ఇళ్లను కట్టిస్తామని, అర్హులైన పేదవారికి పెన్షన్లను ఇప్పిస్తామని ప్రకటించారు. నవ సోషలిజం పార్టీ అభ్యర్థులను ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సంఘం తమ పార్టీ అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థులకు గుర్తులు కూడా కేటాయించిందన్నారు. హరిబాబు రెడ్డి, హేమాద్రి, లోకేష్, బాలాజీ పాల్గొన్నారు.

## శ్రీ వల్లి దేవసేన సమేత
## సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

కార్వేటినగరం, మేజర్‌న్యూస్:కార్వేటి నగరం మేజర్ పంచాయతీ పుష్కరిణి కుమారగిరిపై వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఆల యంలో మంగళవారం ఉదయం ఆలయంలో అభిషేక ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కేశవరెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టీటీడీ లో హామీలమలెక్కడ.టిటిడి చైర్మన్ ను ప్రశ్నించిన రాధాదేవి



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్...**టీటీడీ బోర్డు చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి క్షురకులకు 20 వేల రూపాయల వేతనం హామీ అమలెక్కడని టీటీడీ మహిళ క్షురకుల వ్యవస్థాపక అధ్యక్షురాలు రాధాదేవి ప్రశ్నించారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2011 నుండి కళ్యాణ కట్టలో క్షురకులుగా పనిచేస్తున్న వారికి కాకుండా కొత్తగా కార్పొరేషన్ ద్వారా విధులు నిర్వహిస్తున్న వారికి మాత్రం వేతనాలు ఎందుకు పడుతున్నాయన్నారు. అలాగే 9 మంది నాయి బ్రాహ్మణులను ఎందుకు తిరిగి విధుల్లోకి తీసుకోవట్లేదన్నారు. క్షురకులుగా పనిచేస్తున్న వారిని కక్షగట్టి తొలగించి, విధుల్లో తీసుకోవడానికి ఎవరు అడ్డుగా నిలుసున్నారన్నారు. అలాగే కళ్యాణకట్టలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయమని కోర్టుకెళ్లిన కారణంగా వారిని తొలగించడం బాధాకరమన్నారు. టీటీడీ బోర్డు సభ్యుడైన యానాదయ్య అలాగే రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పుల్లయ్య మరికొందరు సభ్యులు చెప్పిన మాటలు ఏమయ్యాయన్నారు. ఇకనైనా టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, ఈవో ధర్మారెడ్డి అన్ని విధాలుగా ఆలోచించి బోర్డు నిర్ణయాన్ని అమలుపరిచి క్షురకులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కుటుంబంతోనే చంద్రగిరి అభివృద్ధి

### గడపగడపలో బోడి రెడ్డి నిరంజన్ రెడ్డి అపూర్వ స్వాగతం,,

**రామచంద్రపురం,మేజర్ న్యూస్ ...**రామచంద్రపురం మండలంలోని అనుపల్లి పంచాయతీలో గల గోకులాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం వైఎస్ఆర్సిపి పంచాయతీ యువ నాయకులు నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.ప్రతి ఇంట జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు తెలుపుతూ మరొక్కసారి సంక్షేమ సారధి జగనన్నకు పట్టం కట్టాలని ఆయన కోరారు. చంద్రగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మళ్ళీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని, చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నీ ఎన్నుకోవాలని విజ్ఞప్తి చేశారు. కరోనా కష్ట కాలంలో చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన మేలును ఎన్ని జన్మలెత్తిన మరువలేమని తండ్రి బాటలో నడుస్తానన్న మోహిత్ రెడ్డికి ఒక అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నెత్త కుప్పం వైఎస్ఆర్సిపి డివిజనల్ అధ్యక్షులు తాతి రెడ్డి వెంకట్ రెడ్డి, పంచాయితీ మాజీ అధ్యక్షులు దొరస్వామి రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ నెంబర్ దేవరాజు రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు త్రిపురాంతకం రెడ్డి, వైసిపి నాయకులు రాజారెడ్డి, జగన్నాథం రెడ్డి, శ్రీరాములు యాదవ్, అజిత్ యాదవ్, పురుషోత్తం రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, వెంకటరత్నం, రూపు చంద్రారెడ్డి, బాల మురళి రాయలు, జానకిరామ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, జై చంద్రారెడ్డి, హేమ శేఖర్ రెడ్డి, పి, కృష్ణారెడ్డి, శివారెడ్డి, పాల్గొన్నారు.



## తమిళనాడు రాష్ట్రనికి. చెందిన వ్యక్తి..మృతి



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**తమిళనాడు రాష్ట్రం అరకోణంకి చెందిన రాజేష్ (30)అనే వ్యక్తి..మద్యం మత్తులో.ప్రమాదవశాత్తు. నాయుడుపేట స్వర్ణముఖి నదిలో పడి మృతి చెందాడు.. రాజేష్ మేనకూరు సేజ్ లో ని జెల్ క్యాప్స్ కంపెనీలో పని చేసే ఉద్యోగిగా గుర్తించారు. నిన్న మధ్యాహ్నం ముగ్గురు స్నేహితులతో కలిసి అన్నమేడు సర్కిల్ వద్ద ఉన్న నేషనల్ హైవే 5 స్వర్ణముఖి నది బ్రిడ్జి దగ్గర మద్యం సేవించినట్లు తెలుస్తుంది.స్థానికుల సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న నాయుడుపేట పోలీసులు మృతదేహాన్ని వెలికి తీసి పంచనామా నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని స్వగ్రామం కి తరలించే ప్రయత్నం చేస్తున్నారు.

## పిసిసి అధ్యక్షురాలు షర్మిలారెడ్డి సభ విజయవంతం

### బివిఎం శివశంకర్



**పలమనేరు,మెజర్‌న్యూస్ :** స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం సాయంకాలం విలేకర్ల సమావేశాన్ని పలమనేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బి వి ఎం శివశంకర్నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. టిడిపి వైసిపి రెండు పార్టీలు అభివృద్ధిని విస్మరించాయన్నారు. పిసిసి అధ్యక్షురాలు షర్మిలా రెడ్డి మరల పలమనేరుకు ఒక్కసారి వచ్చి అందరితో మాట్లాడి తర్వాత ప్రత్యేకంగా మహిళలతో సమావేశమవుతామన్నారు. అనంతరం ఈ సభ కువేలాదిగా వచ్చినకాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. టిడిపి సమావేశానికి వివి మహల్ రోడ్ లో ఏర్పాటు చేశారు. కానీకాంగ్రెస్ సభ సమావేశంరోడ్డుపైఏర్పాటు చేయడంతోతనకు పోలీసులుఅధికారులువారి అండదండలు అందించారన్నారు. వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా పిసిసి అధ్యక్షురాలు షర్మినారెడ్డి రాక కోసం తన సొంత జాగాలో ఎలిఫెంట్ నిర్మాణం చేపడతానన్నారు. అదేవిధంగాతనపై ఎంతోనియోజకవర్గప్రజలు వచ్చితనను ఎంతగానోఆదరించారన్నారు.వారికి ఏ జన్మలో ఏ పుణ్యం చేశాను అని వారి రుణం ఎలా తీర్చుకోవాలో తెలిపారు. మన పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే శాశ్వతంగా మంచి నీటి సమస్య తలెత్తకుండా చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రవీంద్రారెడ్డి, దొరస్వామి, ఫైరోజ్, ఖాదర్ బాషా, సుబ్రమణి, సిపిఐ నాయకుడు సుబ్రహ్మణ్యం, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి ఎంపీ అభ్యర్థిగా చంద్రన్ డేవిడ్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ ...**ఇండియన్ బిలీవర్స్ పార్టీ తిరుపతి పార్లమెంట్ అభ్యర్థిగా చంద్రన్ డేవిడ్ చేసినట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నేతలు మాట్లాడారు. నేడు ప్రజలకు సేవ చేయడానికి కోట్ల రూపాయలు ఉన్నవారికి అవకాశాలు కల్పిస్తున్నారని, సామాన్యులకు సేవ చేసే అవకాశం ప్రధాన రాజకీయ పార్టీలు కల్పించకపోవడం శోచనీయమని చంద్రన్ డేవిడ్ అన్నారు. ఇటువంటి పరిస్థితుల మార్పు కోసం ఇండియన్ బిలీవర్స్ పార్టీ ప్రయత్నాలు మొదలుపెట్టిందన్నారు. ఇప్పటికీ దక్షిణ భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో ఐబీపీ పార్టీ పోటీ చేసిందన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతిగా ఐబీపీ పార్టీ నిలుస్తుందన్నారు. గూడూరు అసెంబ్లీ అభ్యర్థిగా కాకర్ల రమేష్ బాబును పార్టీ ఎంపిక చేసిందన్నారు. తమ అభ్యర్థిత్వలను ప్రజలు బలపరచాలని విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో పార్టీ కార్యదర్శి ఐజయ్య, విల్సన్ బాబు, లక్ష్మీపతి, సగైయు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలి : ఎంపీడీవో

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** తొట్టంబేడు మండలం పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఈ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని 27 పంచాయితీల లో ప్రజలకు త్రాగునీటి సమస్యలు లేకుండా తగు చర్యలు తీసుకోవాలి అని తొట్టంబేడు ఎంపిడిఓ, ఈఓ ఆర్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంచాయతీలలో మోటార్లు రిపేర్లు, పైపులైన్ లీకేజీలు వెంటనే రిపేరు చేయించాలి. గ్రామ పంచాయతీ సర్పంచుల సహకారంతో అన్ని త్రాగునీటి స్కీములు సక్రమంగా పనిచేసేటట్లుగా నిరంతర పర్యవేక్షణ చేయాలి. రిపేర్లు ఉన్నట్లయితే ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ వారి దృష్టికి తీసుకొని వచ్చి త్వరగా పూర్తి చేయించాలి. విద్యుత్తు సరఫరాకు సంబంధించిన సమస్యలు ఏవైనా ఉంటే ట్రాన్స్కో ఏఇ దృష్టికి తీసుకువచ్చి విద్యుత్ సమస్యలు పరిష్కరింప చేయాలి. బోర్ల రిపేర్లు విషయమై మండల పరిషత్ కార్యాలయంలో తెలియజేసి బోరు మెకానిక్ ద్వారా రిపేర్లు పూర్తి చేయించాలి అని తెలియచేశారు. ట్రాన్స్కో ఏఈ, ఏఈ ఆర్, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## న్యాయవాదులతో సమావేశం ఎమ్మెల్యే, ఎంపీ



**పలమనేరు మేజర్ న్యూస్:**పలమనేరు నియోజకవర్గ న్యాయవాదుల సంఘ సభ్యులతో బార్ కౌన్సిల్ హాల్ నందు మంగళవారం ఎమ్మెల్యే, ఎంపీ రెడ్డెప్ప గారితో కలిసిసమావేశమైనారు. మే-13న జరగబోవు ఎన్నికల్లో మాకు సహకరించవలసిందిగా న్యాయవాదులను వారి మద్దతు తెలపాలనిఎమ్మెల్యే వెంకటేగౌడ కోరారు. ఈ కార్యక్రమంలోఏఎంసి చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి,న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవకు నియోజకవర్గంలోని ప్రజలు ఒక్క అవకాశం ఇవ్వండి

## ఎన్నికల ప్రచారంలో సత్యవేడు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్



**సత్యవేడు, మేజర్ న్యూస్.** తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలో చిత్తశుద్ధితో ప్రజాసేవ చేయడానికి తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని వైఎస్ఆర్సిపి సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ సుశీల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మంజుల రమేష్ పర్యవేక్షణలో సత్యవేడు పట్టణంలోని పలు ప్రాంతాల్లో వైఎస్ఆర్సిపి నాయకులతో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి నూక తోటిరాజేష్ విస్తృతంగా పర్యటించి ఓటర్లను ఓటు అభ్యర్థించారు.ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్మిక సంఘం అధ్యక్షులు బిరేంద్ర వర్మ, సురుటపల్లి ఆలయ చైర్మన్ బాలాజీ రెడ్డి,సింగిల్ విండో అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి,సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్,నాగలాపురం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దిరెడ్డి వంశి రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రచార కార్యక్ర మంలో ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాల వల్ల నిరుపేదలకు ఆర్థిక లబ్ధి చేకూరింది అన్నారు.నగదు బదిలీ పథకం ద్వారా దళారుల ప్రమేయం లేకుండా నేరుగా బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాలోకి సొమ్ము జమ చేయడం జరిగింది అన్నారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు నడుం బిగించాలన్నారు.వైఎస్ఆర్సిపి పార్టీకి మరో అవకాశం ఇస్తే పేదల కోసం మరెన్నో పథకాలను అమలు చేయడానికి ముఖ్యమంత్రి సిద్ధంగా ఉన్నట్టు ఆయన వివరించారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వ హయాంలో అభివృద్ధి అంతంత మాత్రంగానే ఉన్నట్టు గుర్తు చేశారు.టిడిపి అధికారులు వస్తే మళ్లీ జన్మభూమి పేరుతో ప్రజలను దోచుకుంటారని ఆయన స్పష్టం చేశారు.అయితే టిడిపి,జనసేన బిజెపి కూటమి ఎన్ని జిమ్ముక్కులు చేసిన ఓటమి కావడం ఖాయమన్నారు.తమ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే పార్టీ విజయానికి శ్రీరామరక్షగా ఉంటుందన్నారు అందువల్ల ఎన్నికల్లో తమను ఆదరించి గెలిపించుకోవడానికి పార్టీ శ్రేణులు అందరూ ఐక్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. తదనంతరం పార్టీ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ సత్యవేడు పట్టణంలోని కోమిటిగుంట,దలవాయి అగ్రహారం,ఇందిరానగర్, పల్లపు వీధి,జయరాంభక్తుడు వీధి, దేవాంగపురం వీధి,సత్యవేడు హరిజనవాడ,గాంధీ రోడ్డు,నేతాజీ రోడ్డు తదితర ప్రాంతాల విస్తృతంగా పర్యటిస్తూ ఓటును అభ్యర్థిస్తున్నారు.ఈ నేపథ్యంలో ప్రతి ఇంటి గడప ఎక్కి ఓటర్లకు కరపత్రాలను పంపిణీ చేస్తూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను ప్రాదేప డ్దారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోట రాజేష్కు మహిళలు పెద్ద ఎత్తున స్వాగతం పలికి కొబ్బరికాయలు కొట్టి దిష్టి తీశారు.డప్పు వాయిద్యాలు మధ్య ఎన్నికల ప్రచారం సాగుతున్న నేపథ్యంలో వైఎస్ఆర్సిపి ప్రచార జోరు సత్యవేడులో పుంజుకుంది.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు వరదయ్యపాలెం దామోదర్ రెడ్డి,రాబిన్,పునీత్ కుమార్, గురుప్రసాద్,శ్రీనివాసులు రెడ్డి,మోహన్ రెడ్డి,రాబర్ట్,మునీశ్వరయ్య,శ్యాం ప్రసాద్ రెడ్డి,మురళి,పయని, సుగుణమ్మ, మస్తానమ్మ,శివగామి,చెన్నకేశవులు, గోవిందస్వామి,గురునాథం ,బాలకృష్ణ,జోసెఫ్, పెద్ద ఈటిపాకం గోవిందస్వామి,మునివేలు ,బాలయ్య,సరవ న, ఎంపీ రవి, టెంకాయల కృష్ణయ్య,ఆరూరు శేఖం,ఇరుగుళం అజిత్, పలువురు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టాభిరామ స్వామికి పట్టు వస్త్రాలు

## దేవస్థానం కార్య నిర్వహణ అధికారి నాగేశ్వరరావు,



**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయం నెహ్రూ వీధి పట్టాభి రామస్వామి ఆలయంనకు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణ అధికారి నాగేశ్వరరావు పట్టు వస్త్రాలు సమర్పించారు, శ్రీకాళహస్తి పట్టణంలో ఉండే శ్రీరామ మందిరాలకు పట్టు వస్త్రాలు అందించడం తదుపరి రేపు జరగబోయే శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం ఏర్పాట్లు పరిశీలించారు, ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు వేద పండితులు పాల్గొన్నారు,

# మండలంలో ప్రశాంతంగా జరిగిన స్లాష్ ఎక్సమ్స్

**పలమనేరు మేజర్న్యూస్...** మండలంలో ఎస్ ఎల్ ఏ ఎస్ (స్టేట్ లెర్నింగ్ ఆచీవ్ మెంట్ ) ఎక్సమ్స్ ప్రశాంతంగా జరినది.ఈ ఎక్సమ్స్ రాష్ట్రంలోని ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలోని 4 వ తరగతి చెదువుకుంటున్నా విద్యార్థులకు మాత్రమే ఈ ఎక్సమ్స్ కండక్ట్ చేయడం జరిగిందన్నారు. విద్యార్థులలో లెర్నింగ్ లెవెల్లో ఏ విధంగా ఉన్నదో తెలుసుకోవడానికి ఈ ఎక్సమ్మ్ని పెట్టడముజరిగిందన్నారు.ఈ ఎక్సమ్స్ మండలం లోని 9 పాఠశాలల్లోనిర్వహించారు.పలమనేరు నార్త్,పలమనేరు సౌత్ టి.వడ్డూరు, బ్రహ్మర్షి ఈమ్మసిస్,ఎలీన, ఓ.ఎల్ ఎల్ గంటావూరు, ఇందిరమ్మకాలనీ వంటి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు.మొత్తం 390 మంది విద్యార్థులు ఎక్సమ్స్ వ్రాయడం మైనది.తెలుగు,ఇంగ్లీష్, గణితములో జరిగినదని ఎంఈఓ పీ. లీలరాణి సి. బాలసుందరం, డిస్ట్రిక్ట్ ఆఫిసర్ ఏ ఎల్ ఎస్ కోఆర్డినేటర్ అజయ్ కుమార్ రెడ్డి, పలమనేరు సౌత్,ప్రభుత్వ బాలుర పాఠశాలలను సందర్శించడం మైనది.ఈ సందర్భంగా ఎంఈఓ లీలారాణి మాట్లాడుతూ... తగిన లైట్స్,ఫ్యాన్స్ మంచి నీరు,మంచి వాతావరణంతో కూడిన తరగతి ఏర్పాటు చేసుకోవాలని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులకు ముందుగానే దిశా నిర్దేశాలు చేయడంజరిగిందన్నారు. ఈ ఎక్సమ్స్ కు ఇన్విజిలేషన్ డ్యూటీ చేసే భాధ్యతను ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు అయిన సీఆర్ పీ (ప్రస్తుతం సి ఆర్ ఏం టి లు) లను పి టి ఐ లకు ఇవ్వడంజరిగింది.

# అన్యాయంగా నా రేకుల షేడ్ కూల్చేశారు

## ఆదుకోవాలని వినతి

చంద్రగిరి, మేజర్ న్యూస్... 40 సంవత్సరాలుగా తమ అనుభవంలో ఉండి పంచాయతీ పనులు కరెంటు బిల్లులు పట్టుకుంటూ ఉన్న రేకుల షెడ్డు ను దౌర్జన్యంగా అధికారుల సహకారంతో పలువురు కూల్చివేశారని చంద్రగిరి మండలం నాగయ్యగారిపల్లి కి చెందిన జానకమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా తాము నిర్మించుకున్న రేకుల షెడ్డు ను కూల్చివేసే తమకు జీవనాధారం లేకుండా చేశారని ఆమె వెల్లడించారు. మా గ్రామంలో సునీల్, నాగరాజ నాయుడు, మహేంద్ర నాయుడు అనే వ్యక్తుల వీఆర్వో వెంకటేశ్ కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈభూమిపై తిరుపతి సివిల్ కోర్టు స్టే ఆర్డర్ ఉన్న పట్టించుకోకుండా దౌర్జన్యంగా కొంత మంది స్వార్థపరులు చెప్పారని కూల్చివేశారన్నారు. దీనిపై చంద్రగిరి పోలీసులకు సైతం ఫిర్యాదు చేశామని, పోలీసులు కూడా పట్టించుకోవడంలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై తాసిల్దార్ ను కలిసి విన్నవించామని, కోర్టులో ఉన్న స్థలాన్ని ఎవరు అంటుకోరాదని, నా అనుమతి లేకనే వీఆర్వో వెంకటేష్ షెడ్డు ధ్వంసం చేశారని, దీనిపై మీరు ఫిర్యాదు చేసుకోవచ్చని ఆయన తెలిపారని జానకమ్మ వెల్లడించారు.



# వడదెబ్బతో ఆటో డ్రైవర్ మృతి

చౌడేపల్లి(మేజర్ న్యూస్)... వడదెబ్బకు ఆటో డ్రైవర్ మృతి చెందిన సంఘటన చౌడేపల్లిలో చోటుచేసుకుంది కుటుంబ సభ్యుల కథనం మేరకు.... స్థానిక మేదరదుడిలో నూరుల్లా 30 ఆటో నడుపుకుంటూ జీవనం గడుపుతున్నాడు ఎండ తీవ్రత అధికం కావడంతో కుప్పకూలాడు గుర్తించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో వారు అతన్ని మదనపల్లి ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు అక్కడ అతను ఆరోగ్య పరిస్థితి విషమం కావడంతో వారు తిరుపతికి సిఫారసు చేశారు దీంతో తిరుపతికి వెళుతున్న మార్గమధ్యంలో మరణించాడు మృతుని తండ్రి షఫీ గత రెండు నెలల క్రితం అనారోగ్యంతో మరణించారు.



# ఉత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందించిన ప్రిన్సిపాల్




విద్యార్థినీ, విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న ఆర్ కే ఎస్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మార్చి నెలలో జరిగిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష పరీక్షల్లో కాలేజీ టాపర్స్ ను ప్రిన్సిపాల్ పి స్వరూప మంగళవారం అభినందించి బహుమతుల ప్రధా నం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో టాపర్స్ .అఖిఫా 951/1000 లికిత 781/100 ఇంటర్మీడియట్ మొదటి సంవత్సర ంలో టాపర్స్ నరసింహ రాజు 420/470 వైష్ణవి 41 3/500 జి శృతి 411/500లను ప్రిన్సిపాల్ పి.స్వరూప అభినందించి బహుమతులను ప్రధానం చేశారు. అత్య ధిక మార్కులు సాధించిన విద్యార్థుల తరగతి ఉప న్యాసకులైన రామకృష్ణ డాక్టర్ కమలాకర రెడ్డి యం లక్ష్మి కె ఎల్. నరసింహారావు లను ప్రత్యేకంగా అభినందించారు తమ సబ్జెక్టులలో నూటికి నూరు శాతం విద్యా ర్థులు పాసెన హిందీ ఉపన్యాసకులు సి విజయ జి ఎఫ్ సి ఉపన్యాసకులు కె రమేష్ షార్ట్ హ్యాండ్ ఉపన్యాసకులు డాక్టర్ ఏ యాదవతి లకు ప్రిన్సిపాల్ పి స్వరూప అభినందనలు తెలిపారు పబ్లిక్ పరీక్షల ఫలితాలపై సమీ క్షించిన అనంతరం అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలలో ఉ న్నత ఫలితాలు సాధించడం కొరకు తీసుకోవాల్సిన మార్గ నిర్దేశాలను ఉపన్యాసకులకు వివరించారు ప్రతి గ్రూ పులో కూడా ప్రత్యేకమైన వాట్సాప్ గ్రూప్ని ఏర్పాటు చేసి ప్రతిరోజు ఫెయిల్ అయిన విద్యార్థులకు సంబం ధించిన సబ్జెక్టులకు క్వశ్చన్ ఆన్సర్స్ వివరాలను పరి శీలన చేయవలెనని సూచించారు దీని వలన మే 24వ తేదీ నుండి జరగబోయే అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో అందరూ విద్యార్థులు పాస్ అయ్యే అవకాశాలుం టా యని ఉపన్యాసకులందరూ అభిప్రాయపడ్డారు కృష్ణ కిషోర్ డాక్టర్ మాధవ నాయుడు డాక్టర్ రాజేష్ రమణ కుమారి ఉపన్యాసకులు టాపర్స్ పాల్గొన్నారు.

# జడ్పిటిసి శ్రీనివాసులకు జన్మదిన శుభాకాంక్షల వెల్లువ



**శాంతిపురం మేజర్ న్యూస్....** జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యుడు ఎస్ శ్రీనివాసులు జన్మదిన సందర్భంగా మంగళవారం ఆయనకు శుభాకాంక్షలు, అభినందనలు, వెల్లువెత్తాయి. జడ్పిటిసి ఎస్ శ్రీనివాసులు జన్మదినం సందర్భంగా ఆయనకు జిల్లా జడ్పీ చైర్మన్ గోవిందప్ప గారి శ్రీనివాసులు, ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్, రెస్కో, మున్సిపల్ చైర్మన్ లు సెందిల్ కుమార్, డాక్టర్ సుధీర్, అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలోని 4 మండలాల జడ్పీటీసీలు ఎంపీటీసీలు సర్పంచులు వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు ఆయన స్వగృహం చేరుకుని దృశ్యాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి శ్రీనివాసులు తన జన్మదిన సందర్భంగా శుభాభినందనలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

## ట్రాఫిక్ వలయంలో బస్టాండ్ కూడలి



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** పట్టణం లోని బస్టాండ్‌లో అనునిత్యం ట్రాఫిక్ జామ్ ఏర్పడు తుంది. చౌడేపల్లి బస్టాండ్ ప్రాంతంలో ఇటు పుంగనూరు వైపుకు తిరుపతి, సోమల వైపు నుండి బస్సులు వస్తుంటాయి.అటు తిరుపతి వైపుకు పుంగనూరు నుండి బస్సులు వస్తుం టాయి. బోయకొండ బస్సులు మాత్రం వస్తే దాదాపు గా బస్టాండ్ ప్రాంతం లో అర్థగంట వరకు నిలుపుతారు. ఈక్రమంలో రెండు మూడు బస్సులు వచ్చాయంటే బస్టాండ్ నిండిపోతుంది. దానికి తోడు ఆటోలు,తోపుడు బండ్లు, ద్విచక్రవాహనాలు కూడా రోడ్డు పైన ఆపుతున్నారు. అనునిత్యం ట్రాఫిక్ జామ్ తో సతమత మౌచున్నారు.ప్రభుత్వం వారు లక్షలు ఖర్చుపెట్టి చౌడేపల్లి ఆర్టీసి బస్టాండ్ ఏర్పాటు చేశారు.అందులో పశువులు కట్టేస్తున్నారు. ప్రతి బస్సు ఆర్టిసి బస్టాండ్ కు వెళ్ళి వస్తే పట్టణం లో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఉంటుంది. అంతేకాకుండా ఆర్టిసి బస్టాండ్ వినియోగం లోకి వస్తుందని ప్రజలు వాపోచున్నారు.కావున సంబంధిత అధికారులు ప్రతి బస్సు బస్టాండ్‌కు వెళ్ళే విధముగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.

## లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం..

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు అవసరమైన మౌలిక సదుపాయా లను ఏర్పా టు చేసేందుకు లయన్స్ క్లబ్ ముందు టుందని ఆ క్లబ్ సీనియర్ సభ్యు డు మురళి నాయుడు తెలిపారు. గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో గూ



దూరు లయన్స్ క్లబ్ సభ్యులు కాన్పుల వార్డులో ఉన్న బాలింతలకు బ్రెడ్లు మరియు పండ్లు పురిటి బిడ్డలకు దుస్తులను అందజేశారు . ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యుడు మురళి నాయుడు మాట్లాడుతూ ప్రతినెల దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు .మన ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు మంచి వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు . లయన్స్ క్లబ్ సామాజిక బాధ్యతగా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు , వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర ఆలయంలో అన్నదానం..

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** పట్టణంలోని త్యాగరాజ వీధిలో కొలువై ఉన్న శ్రీ కల్యాణ వీరభద్ర స్వామి ఆలయంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. ఆల య కమిటీ నిర్వాహకులు తుమ్మూ రు ముని మోహన్ మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతి వారం క్రమం తప్పకుండా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవరచు కోవలన్నారు. ఈ కార్యక్రమానికి దాతలుగా శ్రీకాంత్ రెడ్డి , ధన లక్ష్మి లు వ్యవహరించారు.



## ఆరణి సత్యవతి ప్రచారం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** బిజెపి టిడిపి బలపరిచిన జనసేన ఉమ్మడి తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులకు ఓటు వేసి గెలిపించాలని ఆయన సతీమణి సత్యవతి అభ్యర్థించారు. మంగళవారం ఎస్వీఎస్ ఆర్ట్స్ కళాశాల మైదానంలో మహిళా వాకర్స్ తో ఆరణి సత్యవతి మమేకమై గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఇందులో ఆరణి శ్రీనివాసులు కుటుంబ సభ్యులు గాజు గుర్తుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నేత ఆర్కాట్ కృష్ణప్రసాద్, బెల్లంకొండ సురేష్, హరి పాల్గొన్నారు.



# అభివృద్ధితో చంద్రగిరిని ఆదర్శంగా నిలిపారు..

**- మోహిత్ రెడ్డిని ఆదరించండి.. అభివృద్ధి కొనసాగించండి**
**- చెవిరెడ్డి లక్ష్మి వెల్లడి**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజక వర్గంలో గత ఐదేళ్ళుగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశాం... కోట్లాది రూపాయలు వెచ్చించి గ్రామీణ ప్రాంతాల రూపు రేఖలు మార్చి దేశానికి ఆదర్శంగా నిలబెట్టడం జరిగింది... ఈ ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఆదరిస్తే మరింత అభివృద్ధి చేసి, యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెవిరెడ్డి లక్ష్మి పేర్కొన్నారు. చంద్రగిరి భారతి నగర్, ప్రశాంతి నగర్, నాయి బ్రహ్మణ కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లిన ఆమె గత ఐదు సంవత్సరాలలో ప్రతి పల్లెను ప్రగతి పథంలో నిలబెట్టినట్టు తెలిపారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను ఆదరించి ఆర్థికంగా ఆదుకుంటే, ఎమ్మెల్యే చెవిరెడ్డి ప్రతి కుటుంబాన్ని తన సొంత కుటుంబ సభ్యులుగా భావించి ఎలాంటి ఆపద వచ్చినా.. పండగొచ్చినా... కష్టమొచ్చిన ఆదుకున్నారని అన్నారు. కోట్ల రూపాయల నిధులతో ప్రతి పంచాయతీలో సచివాలయ భవనాలు, రైతు భరోసా భవనాలు, హెల్త్ క్లినిక్ లు, ధ్యాన మందిరాలు, జగనన్న సమావేశ మందిరాలు, సిసి రోడ్లు, మరుగు కాలువలు అండర్ డ్రైనేజీ పనులు, తారురోడ్లు, గ్రావెల్ రోడ్ల పనులు చేశారని ఆమె వెల్లడించారు. నాడు నేడు



పథకంలో 70 శాతం పాఠశాలలను అత్యంత సుందరంగా తీర్చిదిద్దామన్నారు. కరోనా సమయంలో.... వరదల సమయంలో ప్రజలను ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి దగ్గరుండి ఆదుకున్నారని ఆమె వెల్లడించారు. ఏ గ్రామానికి వెళ్లి చూసిన చెవిరెడ్డి మార్కు అభివృద్ధి కనబడుతుందని... ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆదరించిన చెవిరెడ్డి కుటుంబాన్ని ప్రతి ఒక్కరు ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జడ్పీటీసీ యుగందర్ రెడ్డి, సర్పంచ్ రూపరామ్మూర్తి, డివిజన్ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపీటీసీలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# చిలమత్తూరువాసికి సివిల్స్‌లో ర్యాంక్

**- సర్వత్రా హర్షం**

**గూడూరు, మేజర్ న్యూస్:** మారుమూల చిన్న గ్రామం నుంచి కృషి పట్టుదలతో లక్ష్యం మేర దేశ సర్వోన్నత స్థాయిలో సివిల్స్ కు ఎంపికైన యువకుడు నెల్లూరు సాయితేజకు సర్వత్రా ప్రశంసలు వస్తున్నాయి. గూడూరు డివిజన్ పరిధిలోని నాయుడుపేట మండలం చిలమత్తూరు గ్రామానికి చెందిన నెల్లూరు శ్రీనివాసులు, సరస్వతిల ప్రథమ కుమారుడు సాయితేజ. వ్యవసాయ నేపథ్యంలో నెల్లూరు శ్రీనివాసులు మొదటగా గ్రామం నుంచి విద్యనభ్యసించిన ఆ గ్రామంలో మొదటి ప్రభుత్వ ఉద్యోగిగా నిలిస్తే కుమారుడు దేశంలో నే ప్రతిష్మాత్మకమైన సివిల్ సర్వీసుల్లో భాగమైన యుపిఎస్సి పరీక్షల్లో 558 ర్యాంక్ సాధించి తండ్రికి తగ్గ తనయుడు అనిపించారు. మొదటి నుంచి తెలివైన విద్యార్థి కావడంతోపాటు ఐఐటీ వారణాసి లో ఇంజనీరింగ్ పూర్తి చేసి ప్రభుత్వ రంగ సంస్థ బిహెచ్ఇఎల్లో ఉద్యోగం సాధించారు. ప్రభుత్వ ఉద్యోగం వచ్చిందని అక్కడితో ఆగిపోకుండా స్వయం కృషితో సివిల్స్ కు ప్రయత్నం చేస్తూ నాల్గవ ప్రయత్నంలో విజయం సాధించారు. తండ్రి నెల్లూరు శ్రీనివాసులు చిల్లకూరు మండలం గుమ్మళ్లదిబ్బ గ్రామ



ప్రాథమికోన్నత పాఠశాలలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా తల్లి అద్దంకి సరస్వతి ఓజిలి మండలం ప్రభుత్వ ఆసుపత్రిలో హెల్త్ సూపర్వైజర్ విధులు నిర్వహిస్తున్నారు. వివాహితుడైనప్పటికిని ఇంటి వద్దనే ఎటువంటి కోచింగ్ లేకుండా నిరంతర నిరంతర అకుంఠిత దీక్షతో చదివి ఈ పరీక్షల్లో విజయం సాధించడం జరిగింది. ఉద్యోగ రీత్యా చిల్లకూరు లో నివాసం ఉంటున్న శ్రీనివాసులు కుటుంబ సభ్యులకు సహచర ఉద్యోగుల తోపాటు పలువురు మిత్రులు, శ్రేయోభిలాషుల నుంచి అభినందనలు అందుతున్నాయి.



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణవేణి యాదవ్

## భూమన కుటుంబాన్ని విశ్వసించకండి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** భూమన కరుణాకర్ రెడ్డి కుటుంబాన్ని విశ్వసించకూడదని భారత చైతన్య యువజన పార్టీ తిరుపతి అసెంబ్లీ అభ్యర్థి ఏ. కృష్ణవేణి యాదవ్ అన్నారు. మంగళవారం ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తిరుపతిలో ఎన్నడూ లేని విధంగా భూకబ్జాలు, గంజాయి వినియోగంతో యువత పెడదారిన పడిందని, మాస్టర్ ప్లాన్ రోడ్ల పేరుతో కోట్ల రూపాయలు వెనకేసుకున్నారని భూమన కరుణాకర్ రెడ్డి, భూమన అభినయ రెడ్డిపై విమర్శలు చేశారు. తిరుపతిలో భూమన కుటుంబం చేసింది అభివృద్ధి కాదని అవినీతి అని చెప్పారు. దొంగ ఓట్లతో ఈ సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించాలని తహతహలాడుతున్నారని, ప్రజలు భూమన కుటుంబానికి తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఓంకార్, బీసీవై పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెల్లంపాడు గ్రామస్తులు వైకాపాలో చేరిక

**శ్రీకాళహస్తి రూరల్, మేజర్‌న్యూస్:** మండలంలోని వెల్లంపాడు గ్రామానికి చెందిన అరుంధతి వాడకు చెందిన 21 మంది తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారు డి వెంకటయ్య, ఎం రమణయ్య, పి చెన్నయ్య, ప్రభయ్యా, ఎం వెంకటయ్య, కప్పల వెంకటరమణమ్మ, కే దేశమ్మ, ఏం పార్వతమ్మ, పెంచలమ్మ, టిడిపి నాయకులు కార్యకర్తలకు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగనన్న సంక్షేమ పథకాలకు అలాగే శ్రీకాళహస్తిలో మధన్న చేస్తున్న అభివృద్ధికి అలాగే ఎన్నో సేవా కార్యక్రమాలకు ఆకర్షితులమై మా వంతు 2024 ఎన్నికల్లో మధుసూదన్ రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించడం కోసం ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాయుడు, సివివి వరప్రసాద్ నాయుడు, ఎస్ అనంతరాయలు, పి నరసింహారెడ్డి, పగడాల చెంచు కృష్ణా రాయల్, శ్రావణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





## జోరు గా టిడిపి ఎన్నికల ప్రచారం

చౌడేపల్లి మేజర్ న్యూస్: చౌడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ( చిట్టి ) సీనియర్ నాయకుడు మండల మాజీ అధ్యక్షులు మాదిరాజు వెంకటరమణ రాజు ఆయన సతీమణి మాదిరాజు చంద్రవదన రాజు మాదిరాజు ప్రదీప్ రాజు కోడలు విజయలక్ష్మిలు చల్లా బాబు సోదరి వీణ జిల్లా బీసీ సెల్ నాయకుడు ఆవుల రామచంద్రయ్య పార్టీ ఉపాధ్యక్షుడు పూల చంద్రమౌళి పవన్ కుమార్ హరి ప్రసాద్ భోజనాల రెడ్డి ప్రసాద్ కార్తీక్ రాజేష్ ప్రభాకర్ తదితరుల ఆధ్వర్యంలో రాజంపేట ఎంపీ పుంగనూరు ఎమ్మెల్యే ఎన్డీఏ అభ్యర్థులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి చల్లా రామచంద్రారెడ్డిలను గెలిపించాలని ఇంటింటి ప్రచారం చేపట్టారు. సూపర్ 6 సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ అని నినాదంతో గడపగడపకు తిరిగి పుంగనూరు నియోజకవర్గ అభ్యర్థి చల్ల రామచంద్రారెడ్డిని రాజంపేట ఎంపీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

## టిడిపి అభ్యర్థి థామస్‌కు జరిగిన ప్రమాదం కుట్రలో భాగమే -కిషన్ చంద్

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ఆదివారం రాత్రి జీడి నెల్లూరు టిడిపి అభ్యర్థి డాక్టర్ వి.ఎం థామస్ కు జరిగిన ప్రమాదం కుట్రలో భాగమేనని గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు గురుసాల కిషన్ చంద్ ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రమైన వెదురుకుప్పం టిడిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జీడి నెల్లూరులో టిడిపి అభ్యర్థి గెలుపు ఖాయమని తెలుసు కున్న ప్రత్యర్థులు అతని అంతమొందించాలన్న తపనతో పన్నాగం పన్నారని, దేవుని దయతో స్వల్ప గాయాలతో బయటపడడం జరిగిందన్నారు. డాక్టర్ వి.ఎం థామస్ ఎస్సీ కులస్తుడు అయినప్పటికీ అతనిపై ఆరోపణలు చేపిస్తూ కోర్టుకు ఎక్కడ చూస్తుంటే టిడిపి అభ్యర్థిని ఎలాగైనా వదిలించుకోవాలన్నా తపనతో వైసిపి నాయకులు ఉన్నారని ఆయన మండిపడ్డారు. ఎన్ని అడ్డంకులు సృష్టించిన గంగాధర నెల్లూరులో టిడిపి జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నల్లవెంగనపల్లి బాబు నాయుడు, బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ బట్టే చాణిక్య ప్రతాప్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు



సమావేశంలో మాట్లాడుతున్న కిషన్ చంద్

# ముగిసిన అంతర్జాతీయ సదస్సు

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలోని చెలికాని అన్నారావు సభా భవనంలో శ్రీమద్రామాయణంలో భారతీయ జ్ఞానపరంపర అనే అంశంపై జరుగుతున్న అంతర్జాతీయ సదస్సు మంగళవారంతో ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా రాష్ట్రపతి సన్మాన గ్రహీత, పూర్వపు సంకాయ ప్రముఖులు ఆచార్యులు కొంపెల్ల రామ సూర్యనారాయణ విచ్చేసి శ్రీమద్రామాయణంలో ఉన్న జ్ఞాన పరంపర ఔన్నత్యాన్ని వివరించారు. శ్రీమద్రామాయణం అన్నివిధాల జ్ఞానానికి మూలం అని, ఆదికావ్యమని, ఈ ఆదికావ్యం లోనే అన్ని విషయాలు వర్ణింపబడినవని తెలియజేశారు. ప్రత్యేకించి వివిధ భాషలలో రామాయణం అనువాదాలు చాలా జరిగాయని, ఈ అనువాదాల ద్వారా రామాయణ ప్రశస్తిని ప్రతి ఒక్కరూ తెలుసుకునే ఒక భాగ్యం కలిగిందని, రామనామమే సర్వమానవాలికి శుభప్రదమని వర్ణించారు. విశిష్ట వేదాంత విభాగం ఆచార్యులు, భూతపూర్వ కర్ణాటక సంస్కృత విశ్వవిద్యాలయం ఉపకులపతులు ఆచార్యులు కె.ఇ. దేవనాదన్ రామాయణంలోనే సర్వజగత్తు వర్ణన ఉందని, రామాయణంలో అనేక వైజ్ఞానికాంశాలతో పాటు మానవ జీవితానికి అవసరమైన అనేక మార్గాలను వర్ణించడం జరిగిందని తెలియజేశారు. గౌరవ అతిథులుగా స్విమ్స్ విశ్వవిద్యాలయం వరిష్ట ఆచార్యులు అల్లాడి మోహన్ రామాయణం గొప్పతనాన్ని ఆ రామాయణంలో ఉన్నటువంటి జ్ఞాన సంపదను వర్ణించారు. సభాధ్యక్షులు విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొ.జిఎస్సార్ కృష్ణమూర్తి మాట్లాడుతూ శ్రీమద్రామాయణంలో భారతీయ జ్ఞాన పరంపర అనేటువంటి అంతర్జాతీయ సదస్సును సాహిత్య విభాగం ద్వారా ఇక్కడ నిర్వహించడం ఎంతో ఆనందదాయకమని వివరించారు. రామ పదంలోనే శుభం అనే అర్థం ఉంది అని, అటువంటి రామ నామాన్ని ఎవరైతే జపిస్తుంటారో వారు సర్వ వేళల శుభప్రదమైనటువంటి ఆశీర్వాదాన్ని పొందుతారని, ప్రతి ఒక్కరూ కూడా శ్రీరామున్ని ఆదర్శపురుషునిగా, ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని వివరించారు. ఈ కార్యక్రమనికి సాహిత్య సంస్కృతి ప్రొఫెసర్ లలితా రాణి, కోఆర్డినేటర్‌గా సాహిత్య విభాగం అధ్యక్షులు ప్రొ.కె. రాజగోపాలన్ ప్రొ.సి.రంగనాథన్ వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి సభాసంచాలకులుగా కార్యక్రమ కోఆర్డినేటర్ ప్రొ.కె.రాజగోపాలన్ నిర్వహించారు. ఈ అంతర్జాతీయ సదస్సులో దేశ విదేశాల నుండి 200 కు పైగా అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొన్న వారికి శోధ పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం విభిన్న విభాగాల అధ్యాపకులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న విసి ప్రొఫెసర్ జి ఎస్ ఆర్ కృష్ణమూర్తి, అతిథులు

# మండలంలో తాగునీటి సమస్యపై దృష్టి సారించండి

## జడ్పీటిసి ఎస్ శ్రీనివాసులు

**శాంతి పురం మేజర్ న్యూస్ :** భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో మండలంలో వేసవికాలంలో తాగునీటి కొరత లేకుండా చూడాలని అధికారులకు జెడ్పిటిసి ఎస్ శ్రీనివాసులు సూచించారు. మంగళవారం మండల సచివాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన ప్రజా ప్రతినిధులు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఇరవై మూడు పంచాయతీల నుంచి హాజరైన ప్రజాప్రతినిధులు ఎంపీటీసీలు సర్పంచ్లు అధికారులందరినీ ఆయన తాగునీటి సమస్య పై ఎటువంటి అవసరం వచ్చిన తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. బోరు మోటార్లకు పైప్ లైన్లకు గ్రామపంచాయతీ నిధులను వినియోగించుకోవాలని సూచించారు అవసరమైతే జడ్పీ నిధులను కేటాయిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు ఎంపీటీసీలు, సర్పంచ్లు ప్రధానంగా పంచాయతీలలో త్రాగునీటి సమస్య పైనే ప్రస్తావించారు. భూగర్భ జలాలు తగ్గుతున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా ప్రజలకు తాము ఈ విషయాన్ని విన్నవించలేకపోతున్నామని అధికారులు ప్రజలకు ఈ విషయాన్ని తెలియజేయాలని తాగునీటి సమస్యపై ఏర్పడుతున్న ప్రధానమైన అడ్డంకిని తొలగించాలని గుంజార్లపల్లి సర్పంచ్ ఈ జనార్దన్ రెడ్డి అధికారులను కోరారు. కో ఆప్షన్ సభ్యుడు నిసార్ మాట్లాడుతూ కర్లగట్ట ఎస్సీ కాలనీలో చాలా రోజులుగా తాగునీటి సమస్య ఏర్పడుతుందని అధికారులు దానిపై దృష్టి సారించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.రాళ్ళ బూదుగూరు, కోనేరు కుప్పం, మొర్సనపల్లి, నడింపల్లి, సి. బండపల్లి, ఎంకెపురం, పంచాయతీలలో వాటర్ ట్యాంకులను, పైపులైన్లను విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేయాలంటూ ప్రజాప్రతినిధులు కోరారు. ఎంపీడీవో మైథిలి మాట్లాడుతూ వేసవికాలంలో వడదెబ్బ సోకకుండా వైద్య అధికారులు, ఐసిడిఎస్ అధికారులు చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచిస్తూ ఓఆర్ఎస్ ప్యాకెట్లను ప్రజలకు అందుబాటులో ఉంచాలని తెలిపారు. తాగునీటి సమస్యపై నిధుల కోసం ఎన్నికల కోడ్ రాకముందు చేసిన తీర్మానాల మేరకు పంచాయతీ నిధులను ఉపయోగించుకొని ప్రజా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మైథిలి, వైస్ ఎంపీపీలు టీవి పట్టాభి, సరస్వతి రమేష్, కోఆప్షన్ సభ్యుడు బి.నిసార్, పిఎసిఎస్ చైర్మన్ మునిరత్నం, ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ మనోజ్ఞ, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

